# నూతనఅర్బన్ ఎజెండా

Translation accuracy is not guaranteed nor implied. If any questions arise related to the accuracy of the information contained in the translation, please refer to the New Urban Agenda document endorsed by the General Assembly (A/RES/71/256*) which is the official version of the document. Any discrepancies or differences created in the translation are not binding and have no legal effect for compliance or enforcement purposes.

---

యునైటెడ్ నేషన్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్, భారతదేశం
మరియు భూటాన్ అనువదించబడింది

# నూతనఅర్బన్ ఎజెండా

HABITAT III
QUITO 17-20 OCTOBER 2016

United Nations Conference on Housing and Sustainable Urban Development

United Nations

# నూతనఅర్బన్ ఎజెండా

# సుస్థిర నగరాలు మరియు అందరికీ వసతి అంశంపై క్విటో డిక్లరేషన్

1. క్విటోలో 2016 అక్టోబరు 17 నుండి 20 వరకు గృహవసతి మరియు సుస్థిర పట్టణాభివృద్ధి అంశాలపై జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సు (హ్యాబిటెట్ 3) లో నూతన అర్బన్ ఎజెండాను ఆమోదించటానికి వివిధ దేశాల ప్రభుత్వాల అధినేతలమైన మేము సమావేశమయ్యాము. ఈ సదస్సులో వివిధ ప్రాంతాల స్థానిక ప్రభుత్వాలు, పార్లమెంటేరియన్‌లు, పౌర సమాజం, స్థానిక సమూహాలు, ఆదిమ నివాసులు, స్థానిక సమూహాలు, ప్రైవేటు రంఘం, వివిధ వర్గాలవారు, వృత్తి నిపుణులు, శాస్త్రీయ నిపుణులు, మేధావులు, సంబంధిత వ్యక్తులు మరికొ ందరు కూడా పాలుపంచుకున్నారు.

2. ప్రపంచంలోని పట్టణ జనాభా 2050వ సంవత్సరం నాటికి దాదాపు రెట్టింపు అవుతుందనే అంచనావల్ల, 21వ శతాబ్దంలో పట్టణీకరణ అనే అంశం గణనీయమైన మార్పుగా ప్రాధాన్యత సంతరించుకుంటోంది. దీని వల్ల నగరాల్లో జనాభా, ఆర్థిక వ్యవహారాలు, సామాజిక, సాంస్కృతిక సంబంధాలు, అలాగే పర్యావరణ, మానవీయ అంశాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. అంతేకాదు, గృహవసతి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రాథమిక సేవలు, ఆహారభద్రత, ఆరోగ్యం, విద్య గౌరవప్రదమైన ఉపాధి, భద్రత, సహజవనరుల వినియోగం వంటి విషయాలు తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి.

3. ఐక్యరాజ్య సమితి వివిధ సందర్భాలలో ప్రజల జీవన విధానాలపై జరిపిన సదస్సుల వల్ల ఎంతో అభివృద్ధి జరిగింది. ఈ సమస్యలపై 1976లో కెనడాలోని వ్యాంకోవర్‌లోనూ, 1996లో టర్కీ రాజధాన్ని ఇస్తాంబుల్‌లోనూ, 2000వ సంవత్సరంలో సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల పేరిట చర్చించిన నాటి నుంచీ పట్టణాల్లో ముఖ్యంగా మురికవాడలలోని లక్షలాది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. అయినా పేదరికం, పెరిగిపోతున్న అసమానతలు, దిగజారిపోతున్న పర్యావరణ స్పృహ ప్రపంచ వ్యాప్తంగా సుస్థిర ఆర్థిక ప్రగతికి ప్రధాన ప్రతిబంధకాలు అవుతున్నాయి. దీని కారణంగా నగరాల్లోని పేద ప్రజలు సాంఘిక బహిష్కరణకు గురవుతున్నారన్నది నిర్వివాదాంశం.

4. అడ్డూఅదుపూలేని పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించటంలో మనం ఇంకా చాలా వెనకబడే ఉన్నాం అయితే పట్టణీకరణ వల్ల వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థిక పురోగతిని, సాంఘిక, సాంస్కృతికాభివృద్ధిని, పర్యావరణ పరిరక్షణను సాధించుకుంటే అదే నిజమైన ప్రగతిగా మనం గుర్తించవచ్చు.

5. ప్రణాళిక, రూపకల్పన, నిధులు సమకూర్పు, అభివృద్ధి, పరిపాలన, నిర్వహణ ప్రకారం నగరాల్నీ, ప్రజల నివాసాలను పునఃపరిష్కరించటం ద్వారా అనేక రూపాలు, కోణాలలో ఉన్న పేదరికాన్నీ, ఆకలినీ అంతమొందించటానికి; అసమానతల్ని తగ్గించటానికి; సుస్థిరతను, అన్నిటినీ కలుపుకుని, సుస్థిర ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించటానికి, సుస్థిర అభివృద్ధికి కీలకమైన సేవలు చేస్తున్న మహిళలు మరియు బాలికల పూర్తి సామర్ధ్యాలను పూర్తిగా వినియోగించుకునే ందుకు వీలుగా వారి సాధికారత, లింగ సమానత్వాన్ని సాధించటానికి; మానవ ఆరోగ్యం శ్రేయస్సును మెరుగుపరచడానికి; మెళుకులను వృద్ధి చేయటానికి మరియు పర్యావరణ పరిరక్షణను సాధించడానికి సరికొత్త పట్టణ అజెండా ఉపకరిస్తుంది.

6. స్థిరమైన అభివృద్ధి[1] కోసం 2030వ సంవత్సరం నాటికి లక్ష్యాలను నిర్ధేశించుకోవటం కోసం 2015లో సాధించిన విశిష్ట విజయాలను మననం చేసుకుందాం. ఇదే సందర్భంలో అడిస్ అబాబాలో ఆర్థిక వనరులపై జరిగిన తృతీయ అంతర్జాతీయ సమ్మేళనం[2]లో నిర్దేశించుకున్న లక్ష్యాలు గుర్తుచేసుకోవటం అత్యవసరం. వాతావరణ మార్పులపై ఐక్యరాజ్య సమితి పారిస్ నగరంలో నిర్వహించిన సమావేశం[3]లో కుదిరిన ఒప్పందమూ, 2015-2030

1 తీర్మానం 70/1

2 తీర్మానం 69/313, అనుబంధం

3 FCCC/CP/2015/10/Add.1, నిర్ణయం 1/సిపి.21, అనుబంధం

సంవత్సరాల మధ్య విపత్తుల వల్ల కలగబోయే నష్టాలను నివారించేందుకు కుదుర్చుకున్న కార్యాచరణ ప్రణాళిక[4], 2014-2024 దశాబ్దానికి భూపరివేష్ఠిత అభివృద్ధిచెందుతున్న దేశాల కోసం వియన్నా కార్యాచరణ కార్యక్రమం[5], ఎస్ఐడిఎస్ యాక్సిలరేటెడ్ మోడాలిటీస్ ఆఫ్ యాక్షన్ (ఎస్ఎఎమ్ఒఏ) పాథ్వే[6] మరియు 2011-2010 దశాబ్దానికి కనిష్ఠంగా అభివృద్ధి చెందిన దేశాల కోసం ఇస్తాంబుల్ కార్యాచరణ కార్యక్రమం[7]. వాతావరణం మరియు అభివృద్ధిపై రియో డిక్లరేషన్[8], సుస్థిర అభివృద్ధిపై ప్రపంచ సదస్సు, సామాజిక అభివృద్ధిపై ప్రపంచ సదస్సు, జనాభా మరియు అభివృద్ధిపై అంతర్జాతీయ సమావేశానికి చెందిన కార్యాచరణ కార్యక్రమం[9], కార్యాచరణ కోసం బీజింగ్ వేదిక[10], సుస్థిర అభివృద్ధిపై ఐక్య రాజ్య సమితి సమావేశం మరియు ఈ సమావేశాలకు అనుసరణీయతను కూడా మేము పరిగణనలోకి తీసుకుంటాం.

7. అయితే ధ ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయంతో కుదిరిన ఒప్పందమేదీ లేదు. ఇస్తాంబుల్‌లో 2016 మే నెలలో జరిగిన ప్రపంచ మానవతావాదుల సదస్సు మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.

---

4 తీర్మానం 69/283, అనుబంధం II

5 తీర్మానం 69/137, అనుబంధం II


6 తీర్మానం 69/15, మనుబంధం

7 టర్కీలోని ఇస్తాంబుల్‌లో 9-13 మే 2011న కనీసంగా అభివృద్ధి చెందిన దేశాలపై జరిగిన ఐక్య రాజ్య సమితి నాల్గవ సమావేశ నివేదిక (A/CONF.219/7), చాప్టర్ II

8 రియో డి జెనీరోలో 3-14 జూన్ 1992లో పర్యావరణాభివృద్ధిపై జరిగిన ఐక్య రాజ్య సమితి నివేదిక సంపుటి I, సమావేశంచే స్వీకరించబడిన తీర్మానాలు (ఐక్య రాజ్య సమితి ప్రచురణ అమ్మకాలు నెం. E.93.I.8 మరియు సవరణ) తీర్మానం I, అనుబంధం I.

9 కైరోలో 5-13 సెప్టెంబర్ 1994లో జనాభా మరియు అభివృద్ధిపై జరిగిన అంతర్జాతీయ సమావేశ నివేదిక (ఐక్య రాజ్య సమితి ప్రచురణ అమ్మకాలు నెం.E.95.XIII.18) చాప్టర్ I, తీర్మానం I, అనుబంధం.

10 బీజింగ్‌లో 4-15 సెప్టెంబర్ 1995లో జరిగిన మహిళలపై నాల్గవ ప్రపంచ సమావేశ నివేదిక (ఐక్య రాజ్య సమితి ప్రచురణ అమ్మకాలు నెం. E.96.IV.13) చాప్టర్ I, తీర్మానం 1, అనుబంధం II.



New Delhi, India - Andrzej Wrotek ©

8. నూతన పట్టణీకరణ అజెండా విషయంలో జాతీయ ప్రభుత్వాలు అలాగే స్థానిక, ప్రాంతీయ ప్రభుత్వాలు ఇచ్చిన సహకారాన్ని గౌరవిస్తూనే, స్థానిక మరియు ప్రాంతీయ ప్రభుత్వాల రెండవ ప్రపంచ సదస్సు జరిపిన చర్చపై దృష్టి పెడదాం.

9. పట్టణాభివృద్ధిని నిబద్ధతతో అమలు చేయగల వ్యక్తులు సమగ్రతతోనూ, పరస్పర సహకారంతోనూ  ధ ప్రాంతాల్లో స్థాయిలలో జరిగిన చర్చల్లో పాల్గొని నిర్ణయించబడినవేనని నూతన పట్టణీకరణ అజెండా పునరుద్ఘాటించింది. 2030వ సంవత్సరం నాటికి నగరాలను భద్రత కలిగినవిగా జీవనీయంగా, మానవ వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు రూపొందించబడిన అజెండాలో నిర్ధేశించిన లక్ష్యాలను అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయబడింది. భద్రత, తట్టుకోగల సామర్ధ్యం మరియు నిలకడగల నగరాలు మరియు మానవ నివాసాలను తయారుచేయటానికి చెందిన లక్ష్యం 11తో సహా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు ధ్యేయాలను సాధించటానికి, సమగ్ర రీతిలో సుస్థిర అభివృద్ధి కోసం అజెండా.

10. సంస్కృతి, సాంస్కృతిక వైవిధ్యం అనేవి మానవాళికి సుసంపన్నమైన మూలాలని, అభివృద్ధి ప్రయత్నాలలో చురుకుగా మరియు అపూర్వమైన పాత్ర వహించటానికి మానవ నివాసాలు మరియు పౌరులను సాధికారులను చేయటం ద్వారా నగరాల సుస్థిరతకు ముఖ్యమైన భాగస్వామ్యం అందగలదని నూతన పట్టణీకరణ అజెండా గుర్తించింది. అదే విధంగా నగరాల్లోని ఉత్పాదనలు సద్వినియోగం అయ్యేందుకు, వాతావరణ మార్పు యొక్క ప్రతికూల ప్రభావాన్ని పరిష్కరించటానికి దోహదం చేసే నూతన సుస్థిర వినియోగం మరియు ఉత్పత్తి విధానాల ప్రోత్సాహం మరియు అమలును పరిగణనలోకి తీసుకుంటున్న సంస్కృతి కూడా అత్యావశ్యకమని నూతన పట్టణీకరణ అజెండా గుర్తించింది.

## మా భవిష్య దృక్పథం

11. నగరాలు మరియు మానవ నివాసాల సమాన ఉపయోగం మరియు అనుభవించటం గురించి ప్రస్తావిస్తూ, అందరికీ నగరాలు అనే మా భవిష్యత్ ధృక్పథాన్ని మేము పంచుకుంటున్నాం, నగరాల్లో నివసించే వర్తమాన, భవిష్యత్ తరాల ప్రజల అవసరాలు ఎలాంటి వివక్ష లేకుండా సక్రమంగా, సరిసమానంగా తీరేందుకు, వారి న్యాయబద్ధమైన, ఆరోగ్యకరమైన భద్రతకు పూచీపడగల వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బాధ్యత తీసుకోవాలని నూతన పట్టణీకరణ అజెండా నిర్ణయించింది. దాని నిమిత్తం స్థానిక, ప్రాంతీయ, జాతీయ పాలకుల ప్రయత్నాలను, రూపొందించిన చట్టాలను, రాజకీయ ప్రకటనలను, "నగరీకరణ హక్కు" పేరిట భవిష్య దృక్పథంలో చేర్చాలని కూడా నిర్ణయించింది.

12. ప్రజలు తమ హక్కులను, అవకాశాలను అలాగే అంతర్జాతీయ చట్టాలను పూర్తిగా గౌరవించటంతో సహా ఐక్య రాజ్య సమితి నియమావళిలో పొందుపరచిన సూత్రాలు మరియు ఉద్దేశ్యాల ద్వారా మార్గదర్శకం చేయబడిన ప్రాథమిక స్వేచ్ఛను సరిసమానంగా ఆనందించగలిగే వ్యక్తులు ఉండే నగరాలు మరియు మానవ నివాసాలను సాధించాలన్నదే మా ధ్యేయం. ఈ విషయంలో, మానవ హక్కులపై అంతర్జాతీయ ప్రకటన[11], అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలు, సహస్రాబ్ది ప్రకటన[12], 2005 నాటి ప్రపంచ సదస్సు[13]లో జరిగిన తీర్మానం ఆధారంగానే ఈ నూతన పట్టణీకరణ అజెండా రూపొందించబడింది. ఇది అభివృద్ధి హక్కు పై డిక్లరేషన్[14] లాంటి ఇతర సాధనాల ద్వారా తెలియపరచబడింది.

---

11 తీర్మానం 217ఎ (III)

12 తీర్మానం 55/2

13 తీర్మానం 60/1

14 తీర్మానం 41/128 అనుబంధం

13. నగరాలు మరియు మానవ నివాసాలపై మా ఊహ ఏమిటంటే:

(*a*) అందరికీ సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించటం, పరిశుభ్రత అలాగే నిత్యావసరాల సరఫరా అందరికీ సమాన అందుబాటు, ఆహార భద్రత, పౌష్టికాహారం, ఆరోగ్యం విద్య, మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు, శక్తి, గాలి నాణ్యత, జీవనాధారాన్ని కల్పించటం వంటి వాటిలో నాణ్యమైన సేవలు, ఎటువంటి వివక్ష లేకుండా తగిన జీవన ప్రమాణాలకు గల హక్కులో ఒక భాగంగా సముచిత గృహ వసతి హక్కును పూర్తిగా నెరవేర్చడంలో పురోగతిని సాధించే దృష్టితో, లభ్యమయ్యే సామాజిక మరియు భూమి యొక్క పర్యావరణ పరిరక్షణను నిర్వర్తించడంతో సహా తమ సామాజిక విధులను నెరవేర్చటం.

(*b*) పౌర సేవల కల్పనను ప్రోత్సహించేందుకు ప్రజల భాగస్వామ్యం, ప్రతి ఒక్క పౌరుడు ఈ నగరం నాది, నా స్వంతమనే భావనకు అంకితమై తోటి పౌరుల భద్రతకు, పరిసరాల పచ్చదనానికి, పరిశుభ్రతకు బాధ్యత వహించటం, నగరవాసుల మధ్య స్నేహపూరితమైన, శాంతియుతమైన సమాజాన్ని కాంక్షించి అందుకు తగిన పరిస్థితులు, వాతావరణం కల్పించటం, ఏదైనా హాని కలిగినపుడు ఎదుర్కోగల శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని ఈ నూతన పట్టణీకరణ అ జెండా ఆశిస్తోంది.

(*c*) స్త్రీ పురుష సమానత్వం సాధించటం, మహిళా సాధికారత, మహిళలను విశేషంగా నగరాభివృద్ధిలో భాగస్వాముల్ని చేయటం, పురుషులతో సరిసమానమైన పని, వారి శ్రమకు తగ్గ వేతనం, పనిలో ఎటువంటి వివక్ష లేకుండా చూడటం, బహిరంగంగాకానీ, ఏకాంత ప్రదేశాల్లో కానీ పురుషుల వల్ల ఎలాంటి హింసకు గురికాకుండా చేయటం, వారి మాన ప్రాణాలకు భద్రత కల్పించడం జరగాలి.

(*d*) వర్తమానంలో, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళను, అవకాశాలను స్వీకరించి వాటిని పరిష్కరించుకోవాలి. తద్వారా ఆర్థిక పురోగతి, నిర్మాణాత్మక మార్పుల కోసం పట్టణీకరణ ప్రయోజనాన్ని, అధిక ఉత్పాదనీయకత, విలువను

పెంచే కార్యకలాపాలు సాగించటం, సమర్ధవంతమైన వనరుల అన్వేషణ, స్థానిక ఆర్థికాభివృద్ధిని సాధించటం మరియు లాంఛనప్రాయమైన ఆర్థిక వ్యవస్థకు జరిగే సుస్థిర మార్పును సమర్థిస్తూనే సమగ్ర పట్టణాభివృద్ధిని సాధించాలి.

(*e*) పరిపాలనా పరిధుల వ్యాప్తంగా తమ ప్రాదేశిక విధులను నెరవేర్చటం మరియు అన్ని స్థాయిలలో సంతులిత, సుస్థిర, సమగ్ర పట్టణ మరియు ప్రాదేశిక అభివృద్ధిని సాధించడం కోసం కేంద్రాలుగా మరియు చోదకులుగా పనిచేయటం.

(*f*) ప్రజలు, ప్రదేశాలు, సరుకులు, సేవలు మరియు ఆర్థిక అవకాశాలను సమర్ధవంతంగా అనుసంధానిస్తూ, ప్రయాణీకులు మరియు సరుకుల కోసం వన రుల-సమర్ధవంతంగా వినియోగించుకునే రవాణా వ్యవస్థలు మరియు అందరికీ సుస్థిర, సురక్షిత, సౌలభ్యంగా ఉండే పట్టణ చలనశీలత కోసం వయసు- మరియు లింగ- స్పందనాత్మక ప్రణాళిక మరియు పెట్టుబడిని ప్రోత్సహించటం.

(*g*) ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల విపత్తులెదురైనప్పుడు వాటి వల్ల కలిగే నష్టాలను, హానినీ తగ్గించేందుకు. వాతావరణంపై ఎటువంటి దుష్ప్రభావమూ కలగకుండా చూసేందుకు విపత్తు నష్టాల తగ్గింపు మరియు నియంత్రణను రూపొందించి, అమలుచేయటం.

(*h*) జీవ వైవిధ్యాన్నీ, జలవనరుల్నీ, ప్రకృతిని కాపాడేందుకు భూగోళంపై నివసించే సకల జీవరాశుల్నీ, పర్యావరణ సమతుల్యతనీ పరిరక్షించుకుంటూ, పునరుద్ధరించుకుంటూ, సుస్థిర వినియోగం మరియు ఉత్పాదనా వైఖరులను మార్చుకుంటూ, ఎటువంటి జీవులకైనా బ్రతికే అవకాశం కల్పించటం.

## మన సిద్ధాంతాలు, నిబద్ధతలు

14. మా లక్ష్యాన్ని సాధించటం కోసం మేము అనుసరిస్తున్న నూతన పట్టణీకరణ అజెండాలో అంతర్లీనంగా ఈ క్రింద పేర్కొన్న సిద్ధాంతాలు ఇమిడి ఉన్నాయి:

(*a*) తీవ్రమైన పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న ప్రతి ఒక్క వ్యక్తినీ, వివిధ రూపాల్లో, కోణాల్లో ఉన్న దారిద్ర్యాన్ని అంతమొందించి, దానిని రూపుమాపటం ద్వారా వారిని బయటకు తెచ్చి వారికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి వారి సామాజిక ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలి. పట్టణ జీవన విధానానికి అనుగుణంగా అతన్ని మలచి, విద్య, ఆహారభద్రత, పోషకాహార సరఫరా, ఆరోగ్యం, సంక్షేమం, ఎయిడ్స్, టిబి, మలేరియా వంటి వ్యాధుల బారి నుంచి కాపాడటం, హింసకు వివక్షకు గురికాకుండా వారిని రక్షించటం, సమాజంలో వారు గౌరవప్రదంగా జీవించేందుకు తోడ్పడటం, కనీసావసరాలైన తిండి, గూడు, గుడ్డలను అందుబాటు ధరల్లో లభించేలా చూడటం మా సిద్ధాంతాల్లో ఒకటి.

(*b*) పట్టణాల ఆర్థిక వ్యవస్థ పట్ల అవగాహన కల్పించి, ఉత్పాదన పెరిగేందుకు, పోటీతత్వంతో ఎప్పటికప్పుడు కొత్తదనం ఉట్టిపడే విధంగా సంపూర్ణ మరియు ఉత్పాదక ఉపాధిని ప్రోత్సహించటం వస్తువుల తయారీకి ప్రోత్సహించటం, సముచితమైన చోట భూమి గిరాకీ ఊహాగానాలను నివారిస్తూ, భద్రమైన స్థల కాల పరిమితిని ప్రోత్సహిస్తూ, పట్టణాలు కుంచించుకుపోవటాన్ని నియంత్రిస్తూ, పట్టణవాసులకు వాటి ప్రయోజనాలు సమకూరేలా కృషిచేయటం, ఉపాధి కల్పనావకాశాలు పెంచటం, అంతిమంగా వారి జీవన ప్రమాణాలు పెంచటం మా సిద్ధాంతమూ, బాధ్యత.

(*c*) పునరుత్పాదక శక్తిని, పట్టణాభివృద్ధిలో అందుబాటులో ఉన్న భూమినీ, సహజవనరులనీ వాడుకుంటూ పర్యావరణ సుస్థిరతను కాపాడుకునే క్రమంలో సమతుల్యతను పాటించటం, సుస్థిర వినియోగం మరియు వైఖరులను ప్రోత్సహించటం ద్వారా ప్రకృతితో సామరస్యంలో ఆరోగ్యకరమైన జీవనశైలులను అవలంబించటంతో సహా పర్యావరణం మరియు జీవవైవిధ్యానికి విఘాతం కలగకుండా ఆరోగ్యవంతమైన వాతావరణంలో ప్రశాంతంగా జీవితం గడిపేందుకు, ప్రకృతిసిద్ధంగా ఏర్పడే విపత్తులను కనిష్టస్థాయికి తగ్గిపోయేలా కృషిచేయటం కూడా మా లక్ష్యాల్లో ఒకటి.

15. నూతన పట్టణీకరణ అజెండా దిశగా ఒక నియమావళిని రూపొందించుకుని, ఆ ప్రకారం మా ప్రయాణం కొనసాగాలని మేము కంకణ బద్ధులై ఉన్నాం. ఆ నియమాలేవింటంటే;

(*a*) సుస్థిర అభివృద్ధి మరియు అందరికీ సౌభాగ్యంను సాధించటానికి ఆవశ్యకమైనట్లుగా సుస్థిర పట్టణ మరియు ప్రాదేశిక అభివృద్ధిని గుర్తిస్తూ, మేము నగరాలు మరియు మానవ నివాసాల ప్రణాళిక, ఫైనాన్స్, అభివృద్ధి, పరిపాలన, నిర్వహణ చేసే తీరు ద్వారా వాటిని పునఃపరిష్కరిస్తాం.

(*b*) సుస్థిర పట్టణాభివృద్ధి కోసం ప్రభావవంతమైన పట్టణ విధానాలు తయారుచేసుకుని మరియు పారదర్శకమైన పద్ధతిలో చట్టబద్దంగా శాసనాలను అమలు చేసి మరియు సముచితమైన చోట జాతీయ ప్రభుత్వాల పాత్రను గుర్తించి, పారదర్శకమైన మరియు బాధ్యతాయుతమైన రీతిలో ఉపజాతీయ మరియు స్థానిక ప్రభుత్వాలు అలాగే పౌర సమాజం మరియు ఇతర సముచిత భాగస్వాముల సేవలకు సమాన ప్రాముఖ్యతనిస్తాం.

(*c*) లింగ, వర్గ, వయోభేదాలేవీ లేకుండా ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా నగరాల అభివృద్ధి జరగాలన్నది మా సిద్ధాంతం. అందుకోసం అన్ని రంగాల ప్రజల శక్తి సామర్థ్యాలను వినియోగించుకుంటూ వారి సహకారంతో విధానాలను అమలుచేయాలని నిర్ణయించాం. ఇందులో భాగంగా:

(i) సముచిత స్థాయిలో పట్టణాభివృద్ధి పథకాలను రూపొందించేందుకు, అమలు చేయడానికి, తగిన స్థాయికి ముఖ్యంగా ప్రాంతీయ, జాతీయ స్థాయిలోని వ్యవస్థలకు అప్పగించి, వివిధ వర్గాల లబ్ధిదారుల భాగస్వామ్యంతో నగరాలు మరియు మానవ నివాసాల సమగ్ర వ్యవస్థను నిర్మించటం, పట్టణీకరణ అజెండాను అనుసరించడం తద్వారా స్థిరమైన సమగ్రాభివృద్ధిని సాధించగలిగేందుకు ప్రభుత్వంలోని అన్ని స్థాయిలలో సహకారాన్ని ప్రోత్సహించటం;

(ii) సామాజిక, ఆర్థిక ప్రగతి, పర్యావరణ పరిరక్షణ సాధించగలిగేలా చూడటానికి పట్టణాభివృద్ధి ప్రణాళికలలో అంచనా, పొందికలను అందించటం ద్వారా సముచిత తనిఖీలు, సంతులనాలు అలాగే పట్టణ జనాభాలోని లబ్ధిదారులచే నియమింపబడిన తగిన అధికార యంత్రాంగం మరియు బలోపేతమైన సంస్థలతో పట్టణ పాలనను సుధృఢం చేయటం;

(iii) పట్టణ రూపంలోని ప్రాదేశిక కోణాన్ని పరిపూర్ణం చేసేందుకు వీలుగా దీర్ఘకాలిక, సమగ్ర పట్టణ, ప్రాంతీయ ప్రణాళిక మరియు రూపకల్పన చేసి తద్వారా పట్టణీకరణ సానుకూల ఫలితాలను ప్రజలందరూ అందుకోవాలి.

(iv) ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతుల ద్వారా సుస్థిర పట్టణాభివృద్ధి ద్వారా జనించిన విలువ సృష్టించి, స్థిరంగా, పంచుకోవటానికి వీలుగా పటిష్టమైన పురపాలక సంస్థల ఆర్థిక మరియు స్తానిక ఖజానా వ్యవస్థను పరిపుష్టం చేసే, ప్రభావవంతమైన, వినూత్న, సుస్థిర ఆర్థిక వ్యవస్థలు మరియు సాధనాలకు మద్దతు ఇవ్వటం.

## కార్యాచరణకు పిలుపు

16. వివిధ గ్రామాలు, పట్టణాలు, నగరాల స్థితిగతుల్లో ఉండే తేడాల వల్ల అన్నింటికీ ఒకే విధంగా ఉండేటట్టు ఈ నూతన పట్టణీకరణ అజెండా రూపొందించాము. ప్రజల భాగస్వామ్యంతో ప్రజల కోసం దూరదృష్టితో, దీర్ఘకాలిక ప్రణాళికతో ప్రపంచ, జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లో ప్రతీ దేశంలోని పాలనా వ్యవస్థలు వాటి ప్రాథమ్యాలు, అవసరాలకి అనుగుణంగా ఈ నూతన పట్టణీకరణ అజెండాను అవలంబించవచ్చు.

17. వివిధ దేశాల్లోని వాస్తవ పరిస్థితులకనుగుణంగా, ఆయా ప్రాంతాల పాలనా వ్యవస్థలతో కలిసి ఈ నూతన పట్టణీకరణ అజెండాను అమలుచేసేందుకు పనిచేద్దాం. అదే సందర్భంలో ఆ పట్టణాలు అభివృద్ధికి ఎంతవరకు అర్హత సాధించాయన్న విషయాన్ని, అక్కడి స్థానిక చట్టాలను, విధానాలను, ప్రాథమ్యాలను దృష్టిలో పెట్టుకుందాం.

18. పర్యావరణమూ, అభివృద్ధి అనే రెండు అంశాలపైనా, సామాన్య ప్రజలకు చెందినవీ, వైవిధ్యభరితమైనవీ అయిన బాధ్యతల పైనా రియా ప్రకటనలో పేర్కొన్న నియమావళిని అనుసరించి పనిచేసేందుకు పునరంకితం కావాలి. ఈ అంశాలను అజెండాలో 7వ నియమంగా చేర్చాలి.

19. నూతన పట్టణీకరణ అజెండాను అమలుచేయడం ఓ కర్తవ్యంగా భావిస్తూ, ఒక సవాలుగా పరిణమిస్తున్న పట్టణాభివృద్ధిని అన్ని దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు, ఆఫ్రికన్ దేశాలు, అభివృద్ధికి నోచుకోని దేశాలు, చిన్న చిన్న ద్వీపాలైన దేశాలు, మధ్యతరగతి ఆదాయం ఉండే దేశాలు, అమలుపరచేందుకు సిద్ధం కావాలని మా ఆకాంక్ష. అదే విధంగా, వివాదాల్లో కూరుకుపోయిన, ఉగ్రవాద బాధిత దేశాలు కూడా ఈ అజెండాను అమలుపరుస్తాయని మా విశ్వాసం.

20. అనేక విధాలుగా వివక్షను ఎదుర్కొంటున్న మహిళలు, బాలికలు, పిల్లలు, యువతరమూ, దివ్యాంగులు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, వయోవృద్ధులు, నిరుపేదలు వంటి వారి పట్ల శ్రద్ధ పెట్టి వారి వేదనను అంతమొందించవలసి ఉంది. అలాగే నిలువనీడలేని జనులు, శ్రామికులు, సన్నకారు రైతులు, శరణార్థులు, ఒకచోట నుంచి మరోచోటకు వలసపోయిన జనులు, బాధాసర్పదష్టులు వీరందరినీ సంరక్షించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేస్తున్నాం.

21. అన్ని జాతీయ, ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంబంధిత లబ్దిదారులు, శాసనకర్తలు, విధివిధానాల రూపకర్తలు అయిన అందరూ ఈ నూతన పట్టణీకరణ అజెండాను సమర్ధవంతంగా, విజయవంతంగా అమలుచేసి, జనులందరూ భాగస్వాములయ్యే అవకాశాన్ని కల్పించమని, దూరదృష్టితో పట్టణ ప్రజల బాగోగులు పట్టించుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

22. ఈ నూతన పట్టణీకరణ అజెండాను ఒక సామూహిక దృక్పథంగా భావించి, పెరిగిపోతున్న పట్టణీకరణ ప్రపంచంలో నగరాలు మరియు మానవ నివాసాలు సుస్థిర అభివృద్ధికి వాహకులనే ప్రధాన పాత్రను గుర్తిస్తూ, రాజకీయ నిబద్ధతతో, విజ్ఞతతో అమలుపరచి, పట్టణాభివృద్ధికి లభించిన చారిత్రాత్మక మహదవకాశంగా స్వీకరించాలని మేము భావిస్తున్నాం.

# నూతన పట్టణీకరణ అ జెండా కోసం క్విటో అమలు ప్రణాళిక

23. ప్రభుత్వాలకు పట్టణాల అభివృద్ధి అంశం అనేక చిక్కులు, చికాకులు తెచ్చిపెడుతోంది. అందువల్ల నూతన పట్టణీకరణ అజెండా ఒకటి మార్గంగా మేము తీర్మానిస్తున్నాం. దానిని అమలు చేసినట్లయితే లబ్దిదారులైన పట్టణ ప్రజలు సామాజికంగా, ఆర్థికంగానే కాకుండా పర్యావరణ సమస్యలు పరిష్కారమై సమగ్రాభివృద్ధి సాధించగలరు.

## సుస్థిర పట్టణాభివృద్ధికి స్వభావసిద్దమైన మార్పులతో కూడిన కర్తవ్యాలు

24. సుస్థిర పట్టణాభివృద్ధి సమర్థతను పూర్తిగా వినియోగించుకోవటానికి, శవేగంతో పరుగులు పెట్టించేందుకు, సాంఘిక, ఆర్థిక మరియు పర్యావరణ అవిభాజ్య దృష్టి కోణాలలో సమగ్రమైన మరియు సుస్థిర పట్టణీకరణలో మార్పు ద్వారా, ఈ క్రింది పరివర్తనాత్మక కర్తవ్యాలను నిర్దేశిస్తున్నాం.

## సంఘం కోసం, పేదరిక నిర్మూలన కోసం స్థిరమైన పట్టణాభివృద్ధి

25. పేదరికం ఏ రూపంలో ఉన్నా, ఎంత తీవ్రస్థాయిలో ఉన్నా దాన్ని నిర్మూలించటం అతి పెద్ద సవాలు. అయితే అది అత్యవసరమని మేము గుర్తించాం. అంతేకాదు, ఆర్థిక అసమానత్వం పెరిగిపోతున్నప్పుడు అభివృద్ధి చెందిన దేశాల్లో అయినా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనైనా, మురికివాడల సంఖ్య పెరిగిపోతున్నప్పుడు ప్రాదేశిక సంస్థల ద్వారా పేదరిక నిర్మూలన జరగాలి. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిచ్చి, కనీస సేవలందించడమనేది జరగాలి. అభివృద్ధి కోసం విధివిధానాల రూపకల్పన జరగాలి. ఎటువంటి ఆటంకాలు లేకుండా సంఘ నిర్మాణం జరగాలంటే సమానత్వం అవసరం.

26. పట్టణ, గ్రామీణాభివృద్ధి ప్రజల కోసం, నివాసయోగ్యమైన భూగోళాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నాం. అలాగే వయసుతో కానీ, స్త్రీ పురుష భేదం కానీ లేకుండా, మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు కాపాడుకుంటూ హింస,

వివక్షలకు స్వస్థి చెప్పి వ్యక్తులను, సమాజాన్ని ప్రగతిపథంలో నడుపుతూ, విభిన్న సంస్కృతులను గౌరవించి నగరాలను అభివృద్ధి చేసుకోవాలి.

27. పట్టణీకరణ వల్ల ఏ ఒక వ్యక్తినీ వెనుకబాటుతనంతో బాధపడకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవడానికి, అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం. అందరూ గౌరవప్రదంగా జీవించేందుకు వారి శక్తి సామర్థ్యాల మేరకు ఉపాధి, ఉద్యోగాల కల్పన చేస్తామని హామీ ఇస్తున్నాం.

28. అంతర్జాతీయ సహకారం స్ఫూర్తితో శరణార్థులు, అంగవికలురు వంటి ప్రజలు మానవహక్కులను గౌరవిస్తూ నగరాల్లో వారి నివాసానికి లోటు లేకుండా చూస్తాం. తీవ్రమైన సమస్యలు ఉన్నప్పటికీ, ఎన్ని సవాళ్లెదురైనప్పటికీ వారి జీవనానికి, సంక్షేమానికి, భద్రతకు స్థానిక సంస్థల ద్వారా కార్యాచరణ జరిపి వారిని నగర జీవనానికి అలవాటు పడేలా తీర్చిదిద్దుతాం.

29. ఈ సందర్భంలో పాలనా వ్యవస్థల సహకారం మరువలేనిది. ఆ వ్యవస్థలను మరింత పటిష్టం చేసి ఇతరత్రా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహకారంతో మెరుగైన సేవలను అందిస్తాం. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ప్రజలతో మమేకమై బాధితుల పునరావాసానికి దీక్ష పూని, అవసరమైన సేవలందిస్తాం. వారు ఉత్పత్తి చేసే వస్తువులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా, ప్రశంసలు పొందే విధంగా ఉండాలని, ఉత్పాదకతను పెంచి, ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకునేలా ఉండాలని మేము ఆశిస్తున్నాం.

30. పౌర సమాజంలో ఘర్షణలు జరిగినప్పుడు తగిన సేవలందించే విషయంలో ప్రభుత్వాల, పట్టణ ప్రజల సహకారం ప్రశంసనీయం. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను గౌరవించడం మా విధి.


Surabaya, Indonesia

31. పట్టణాల్లో ప్రజలకు గృహవసతి ప్రధానమైన హక్కు. జాతీయ, ప్రాంతీయ ప్రభుత్వాలు, స్థానిక పాలనా సంస్థలతో కలిసి వారి జీవనశైలిని అనుసరించి ఇళ్ళు నిర్మించేందుకు సంకల్పించాం. తక్కువ ఆదాయంతో కష్టాలు పడుతూ కుటుంబాలను పోషించుకునే వారికి, వివక్షకు గురవుతున్న వారికి, అంగవైకల్యం ఉన్నవారికి ఈ గృహవసతి కల్పించాలనేది మా లక్ష్యం.

32. అంతేకాకుండా, ప్రభుత్వ విధానాల ప్రకారం వారి ఉపాధి, విద్య, ఆరోగ్య పరిరక్షణ, భద్రత కల్పించి సమాజంలో వారి గౌరవానికి భంగం కలగకుండా ఉండేలా, పట్టణాల్లో గృహవసతి ఏర్పాటు చేయడం మా కర్తవ్యం. తద్వారా వారిని పట్టణ జీవన శైలికి అలవాటు పడేలా ప్రోత్సహిస్తాం.

33. సమాజంలోని ప్రజల ఆదాయ వనరులను దృష్టిలో ఉంచుకుని, వారికి తగిన గృహవసతి కల్పించటం, సమాజ నిర్మాణంలో వారి భాగస్వామ్యం ఉండేలా చేయడం, సంస్కృతీ సాంప్రదాయాలకు భంగం కలగకుండా చూడటం, పట్టణాల శివార్లలో ఎక్కడో విసిరేసినట్టుండే వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచటం, అక్కడి వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించి ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేలా చేయడం, వారి సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం వంటి కార్యక్రమాలకు మేము దీక్షపూనాం.

34. పట్టణ ప్రజల స్థిరమైన అభివృద్ధికి, అందరికీ సమాన అవకాశాలను, మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి, ఇంధన పునరుత్పాదకతను పెంచి, సురక్షిత త్రాగునీటిని, పోషకాహారం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, సక్రమమైన రవాణా, ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ నియంత్రణ, విద్య, సంస్కృతి, సమాచార సాంకేతిక వ్యవస్థలను కల్పించి, మహిళల, పిల్లల, యువతీయువకుల హక్కులీ్న, విధులీ్న కాపాడటం, మొత్తంగా వారికి సురక్షితమైన జీవన పరిస్థితులను కల్పించాలనేది కూడా మా ఆకాంక్ష. అంతేకాదు, వారి సామాజికమైన, న్యాయపరమైన, భౌతికమైన ఆటంకాలను నిర్మూలించటం కూడా మా బాధ్యత.

35. నిర్ణీత కాలవ్యవధిలో స్థానిక, ప్రాంతీయ ప్రభుత్వాల సహకారాన్ని వినియోగించుకుని, అన్ని వర్గాల ప్రజలకు ఆస్తి హక్కు కల్పించేందుకు, వారి ఆస్తులకు రక్షణ కల్పించేందుకు, వారి సాధికారతకు, తద్వారా శక్తివంతమైన పాలనా వ్యవస్థకు బాటలు వేయాలనేది మా సంకల్పం.

36. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు బహిరంగంగా లేదా అందించబడే ప్రజా రవాణా, గృహ వసతి, విద్య, ఆరోగ్య సౌకర్యాలు, ప్రజా సమాచారం మరియు కమ్యూనికేషన్ (సమాచార మరియు కమ్యూనికేషన్స్ టెక్నాలజీస్ మరియు వ్యస్థలు) మరియు ఇతర సదుపాయాలు మరియు సేవలు, నగరాల భౌతిక వాతావరణానికి ప్రత్యేకించి బహిరంగ ప్రదేశాలకు, ఇతరులతో సమాన ప్రాతిపదికన వైకల్యాలు గల వ్యక్తులకు ప్రాప్యతను అందించటానికి నగరాలు మరియు మానవ నివాసాలలో సముచిత చర్యలను ప్రోత్సహించటానికి మేము కట్టుబడి ఉన్నాం.

37. సురక్షితమైన, అనువైన, ఆకుపచ్చని చెట్లతో కూడిన బహిరంగ ప్రదేశాలు, వీధులు, నడకకు పనికివచ్చే దారులు, సైక్లింగ్ లేన్లు, కూడళ్ళు, పార్కులు, ఉద్యానవనాలు, బహుళ ప్రయోజనకరమైన ప్రాంతాలను వృద్ధి చేసి, ప్రజారోగ్యాన్ని, సౌఖ్యాన్ని, ఆర్థికపరంగా వచ్చే విషయాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి ప్రోత్సహించి, సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించుకుంటూ ఎటువంటి అరమరికలు లేకుండా అన్ని వర్గాలు కలిసిమెలిసి ఉంటూ ప్రశాంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అభివృద్ధి పథంలో వేగం అందుకునేలా ప్రోత్సహించటం మా దీక్ష.

38. స్వతఃస్సిద్ధమైన, సంస్కృతీ వారసత్వాన్ని పెంపొందించి, పట్టణాలకు తగిన మ్యూజియంలు, ప్రాంతీయ, స్థానిక భాషల సంస్థలను ఏర్పాటుచేసి, కళలను ప్రోత్సహించి, పట్టణ ప్రజల పౌరసత్వానికి ఆటంకం లేకుండా సుఖ సంతోషాలకు కేంద్రంగా మార్చాలన్నది మా సంకల్పం.

39. నగరాల్లో సురక్షితమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను పెంపొందించి, జీవన పరిస్థితులు మెరుగుపరచి పౌరులలో ఎటువంటి అభద్రతాభావం చెలరేగకుండా, హింసకు, న్యూనతకు గురికాకుండా చూడటం మా కర్తవ్యాలలో ఒకటి.

40. నగరాల్లో వైవిధ్యాన్ని పరిరక్షించుకుంటూ ప్రజల ఆహారం పట్ల జాగరూకత వహిస్తూ అభివృద్ధి చెయ్యాలన్నది మా సంకల్పం. వివిధ ప్రజల మధ్య సమన్వయమూ, సహకారమూ సాధించి, అన్ని సమాజాలను సంతృప్తిపరచి వారిని శాంతియుతంగా సహజీవనం చేసేలా చర్యలు తీసుకోవాలనేది మా సంకల్పం.

41. నగరాల్లో జాతీయ విధానాలకు అనుగుణంగా వ్యవస్థాగత మైన, రాజకీయ, చట్టబద్ధమైన ఆర్థిక యంత్రాంగాలను రూపొందించి, మానవ వనరులను పెంచి, అర్థవంతమైన భాగస్వామ్యం ఉండేలా చేసి, ఉత్పాదకత వృద్ధి చేసే క్రమంలో సహకారం, సమన్వయాలను తీసుకురావాలన్నది మా సంకల్పం.

42. ఉప జాతీయ, స్థానిక ప్రభుత్వాలతో సమన్వయమైన సమాజంలోని అన్ని వర్గాల ప్రజల నుంచీ వయసు, జాతి, మత, కుల తారతమ్యాలు లేకుండా, ఆడా, మగా, చిన్నా, పెద్దా, తేడా లేకుండా శారీరక లోపాలతో సంబంధం లేకుండా, లబ్దిదారులందరికీ సమాన అవకాశాలను కల్పించి, వారి సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో సహాయం అందిస్తాం.

**సుస్థిరమైన పట్టణ సంపద, అవకాశాలు అందరికీ అందుబాటులో ఉండాలి.**

43. పట్టణాభివృద్ధిలో, ప్రాంతీయాభివృద్ధిలో ఎంతో కీలకమైన అంశం - ఉత్పాదకతను పెంచటం, ఆర్థికంగా పెరుగుదల సాధించటం, తద్వారా ప్రజల సకల ఆకాంక్షలు నెరవేరేలా చూడటం లాంటివన్నీ మా దృష్టిలో ఉన్నాయి.

44. నగరాల్లో, పట్టణాల్లో అతి తక్కువ ఖర్చుతో మౌలిక సదుపాయాల కల్పన, భవనాల నిర్మాణం, ఇంధన వనరుల సామర్థ్యం పెంచటం, ఇంధన పునరుత్పాదన, పర్యావరణ పరిరక్షణ వంటివన్నీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని గుర్తించాం.

45. పట్టణాల ఆర్థిక రంగం శక్తివంతంగా ఉండాలని, స్థిరంగా ఉండాలని, సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, పోటీ పడి ఉత్పత్తి పెంచటం, లభ్యమయ్యే కొద్దిపాటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చెయ్యాలని, నూతన పద్ధతుల్లో వాణిజ్య వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధిని కల్పించాలని మేము సంకల్పించాము.

46. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ప్రజల ఆర్థిక పరిస్థితులకనుగుణంగా, చౌకగా, గృహాలు నిర్మించటం, గృహనిర్మాణం కోసం ఆర్థిక సహాయమందించటం, అందులో భాగంగా సామాజిక గృహ నిర్మాణం సాగించటం, ఉత్పాదకతను పెంపొందించటం, ఆదాయ ఉపాధి అవకాశాల కల్పన, పొదుపు పథకాల పట్ల అవగాహన కల్పించటం మొత్తంగా ఆర్థిక పరిస్థితిలో గణనీయమైన మార్పు తీసుకురావటం మా సంకల్పం.

47. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టి స్థానికంగా ఆర్దికాభివృద్ధి, తద్వారా సమగ్రత, సహకారం, సమన్వయం సాధించాలని, అందుకు లబ్దిదారులకు, ప్రభుత్వాలకు మధ్య చర్చల వాతావరణం కల్పించాలనేది మా సంకల్పం.

48. అర్హత కలిగిన లబ్దిదారులు, స్థానిక పాలనా వ్యవస్థలు, ప్రైవేటు రంగ సంస్థలు, పౌర సమాజమూ, మహిళలు, యువజన కేంద్రాలు, అలాగే దివ్యాంగుల సంక్షేమ సంస్థలు, వృత్తి నిపుణులు, విద్యా సంస్థలు, కార్మిక, ఉద్యోగ సంఘాలు, సాంస్కృతిక సంఘాలు మొదలైనవాటిని కలుపుకుంటూ అవకాశాలను గుర్తించి పట్టణాల ఆర్థికాభివృద్ధికి, ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించేందుకు కృషి చేస్తాం, సహకరిస్తాం.

49. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ నిబంధనలకు, పరిధులకు లోబడి పట్టణాల్నీ, గ్రామాల్నీ అభివృద్ధి చేయాలని, తద్వారా భూమి నుంచి ఉత్పత్తి అయిన వస్తువులు,

పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకనుగుణంగా నమ్మకంగా సరఫరా చేసి సామాజిక ఆర్థిక రంగాల్లో వ్యత్యాసాలను భర్తీ చేయడం మా కర్తవ్యం.

50. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా, సమాచార వ్యవస్థల్ని పటిష్టం చేసి ఇరుపక్కలా రాకపోకల్నీ, ప్రజల మధ్య సంబంధాల్నీ నెలకొల్పడం, దాని ద్వారా ఉత్పాదకతను పెంచి, సాంఘిక, ఆర్థిక ప్రాంతాల మధ్య సత్సంబంధాలను, భద్రతను రక్షించటం, భూ, జల మార్గాల రవాణాను ఉన్నతీకరించడం మా సంకల్పం.

51. పట్టణ ప్రణాళికను, రూపకల్పనను, ప్రోత్సహించేందుకు సహజ వనరుల నిర్వహణనీ, భూమినీ వినియోగించుకుంటూ, ఆహార వ్యవస్థను బలోపేతం చేయటం, నవరుల సామర్థ్యాన్నీ, పర్యావరణాన్నీ సాధించాలనేది మా ఆకాంక్ష.

52. పట్టణాల మధ్య వ్యూహాత్మకమైన, సరిపడినన్ని మౌలిక సదుపాయాలను కలగజేయటం, సేవలందించటం ద్వారా ప్రజలలో ఇరుగుపొరుగు ఏర్పడతాయి. దాని కారణంగా పట్టణాల విస్తరణను, ప్రజలను ఊరి పొలిమేరలకు నెట్టివేయడాన్ని నిరోధించడాన్ని, తద్వారా సమగ్రతను సాధించడాన్ని మేము ప్రోత్సహిస్తాం.

53. ప్రజల్లో భద్రత, సులభంగా మమేకం కాగల స్థితి, సామాజిక ఆర్థిక ప్రగతి వాణిజ్యానికి, పబ్లిక్, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించటం, జీవనోపాధి అవకాశాలను వృద్ధిచేయటం, అందరినీ సమాన ప్రతిపత్తితో చూడాలనేది మా సంకల్పం.

54. అవసరమైతే ఇంధనవనరుల ఉత్పత్తి, చౌక అయిన, పునరుత్పత్తి అయిన ఇంధనాన్ని వినియోగంలోకి తీసుకురావడం, సమర్థవంతమైన రవాణా సౌకర్యాల్ని కల్పించటం, వీలైతే ఆ ఫలితాలను అందరికీ ముఖ్యంగా పేద ప్రజలకు, బడుగు వర్గాలవారికి అందించటం, తద్వారా, వారి సంపాదనపై ఒత్తిడి లేకుండా

చేయడం, అందుకోసం ఇంధన శక్తిని తక్కువ ధరలకే ఉత్పత్తి చేయటం వంటి ప్రజా ప్రయోజనకర పనులకు మేము బాధ్యత వహిస్తాం.

55. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శక సూత్రాలను అనుసరించి స్వచ్ఛమైన, పచ్చని పరిశుభ్రమైన పరిసరాలతో, మౌలిక సదుపాయాలతో కూడిన పట్టణాలు నిర్మించబడితే, అక్కడ పుట్టిన పిల్లలకు ఆరోగ్య సేవలు లభ్యమై మాతా, శిశు మరణాలు తగ్గేందుకు సహకరించే సమాజం పట్టణాలలో కూడా ఏర్పడేలా చూడాలని మేము సంకల్పించాము.

56. నగరాల శ్రామికులు వారి ఆదాయాన్ని పెంచుకునేలా ఉత్పాదక సామర్థ్యాన్ని వృద్ధిచేసి, వారి విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, విద్యార్హతలను వినియోగించుకుంటూ వినూత్నమైన వస్తూత్పాదనలో పోటీ వాతావరణాన్ని పెంపొందించాలని, దాని ద్వారా వారి జీవనోపాధి అవకాశాలను మరింత ఎక్కువ చెయ్యాలనేది మా సంకల్పం.

57. నగర ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువజనులు, దివ్యాంగులు, స్థానికులు, శరణార్థులు, కాందిశీకులు కడు పేదరికంలో మగ్గిపోతున్నారు. వారికి కూడా మిగతా ప్రజల వలెనే పూర్తిస్థాయి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగించి, వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకుడా, న్యాయబద్ధంగా వారి సంపాదన పెంపొందే విధంగా చూడటం మా సంకల్పం.

58. పర్యావరణ సూత్రాలననుసరించి నీతివంతమైన, బాధ్యతాయుతమైన వ్యాపారాన్ని చేసుకుంటూ, పెట్టుబడులు పెట్టి వినూత్నమైన వస్తువులను ఉత్పత్తి చేసి ఔత్సాహిక పారిశ్రామికుల్ని ప్రోత్సహించటం మా బాధ్యతగా స్వీకరిస్తున్నాం. అదే విధంగా చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించటమూ మా సంకల్పం.



Nairobi, Kenya - Eunika Sopotnicka ©

59. పట్టణాల ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో పేద పనివారల పాత్ర చాలా ఉంది. ముఖ్యంగా మహిళలు, ఇళ్ళలో పనిమనుషులు, అసంఘటిత రంగంలో పనిచేసే వారిని గుర్తించటం మా బాధ్యత. వారి జీవనోపాధికి, ఆదాయ భద్రతకు, చట్టబద్ధమైన, సాంఘిక రక్షణ, నైపుణ్య శిక్షణ, ఆస్తుల పరిరక్షణ, వారి ప్రాతినిధ్యం పెంచటం, వారికి జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా వాణి వినిపించే వీలు కల్పించటం ఇప్పుడున్న జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచటం, జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చట్టాలపై అవగాహన కల్పించడం, దాని నుంచి పట్టణ ఆర్థిక వ్యవస్థలోకి మళ్ళించటం సులభంగా జరిగిపోగలవని మా నమ్మకం.

60. ఉత్పత్తిని పెంచి వైవిధ్యాన్ని, సాంకేతికతను ఉన్నతీకరించటం, పరిశోధన, నూతనత్వం, నాణ్యతను కాపాడుకోవటం, ప్రోత్సహించటం, దాని నుంచి పట్టణ ఆర్థిక వ్యవస్థను వృద్ధిచేయటం, గౌరవప్రదమైన, ఉత్పాదకతతో కూడిన ఉద్యోగాల కల్పన, వారసత్వ పరిరక్షణ వంటి కార్యకలాపాలను నిర్వహించడానికి బద్ధులమై ఉన్నాం.

61. నగరాల్లోని యువత విద్యకు, నైపుణ్యాల అభివృద్ధికి, ఉపాధి సాధించడానికి ఉత్పాదకత పెంచడం, సమాజంతో ముడిపెట్టడం మేము నిర్దేశించుకున్న లక్ష్యం. బాలబాలికలు, యువతరమూ ఎప్పటికప్పుడు మంచి భవిష్యత్తు కోసం మార్పును ఆహ్వానించే వర్గం. వారికి అవకాశమిచ్చినట్లైతే, తమ శక్తియుక్తులన్నింటినీ వినియోగించి తమ కోసం, తమ సామాజిక వర్గాల కోసం పోరాడగలరు. నూతన పట్టణ అజెండాను అమలు చేయడానికి వారికి మరిన్ని అవకాశాలిచ్చి అర్థవంతమైన భాగస్వామ్యం కల్పించాలనేది మా సంకల్పం.

62. ఎట్టణ పౌరుల్లో వృద్ధుల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచవలసి ఉంది. దీని కోసం అవసరమైతే పెరుగుతున్న వయసు అర్హతగా కొత్తగా ఉద్యోగావకాశాలు సృష్టించి, గౌరవప్రదంగా జీవించేందుకు వీలు కల్పించాలి. ఇది కూడా నూతన పట్టణీకరణ అజెండాలో భాగంగా మా బాధ్యతగా స్వీకరిస్తున్నాం.

## వాతావరణ పరంగా పట్టణాభివృద్ధి కొనసాగాలి

63. నగరాలు, అక్కడి పౌరులు ఇదివరకెన్నడూ లేనంత విచ్చలవిడిగా సహజవనరుల్ని వినియోగిస్తున్నందువల్ల, వివిధ వస్తువుల ఉత్పత్తిలో భాగంగా విడుదల చేస్తున్న రసాయన వ్యర్థాల వల్ల కాలుష్యం వల్ల జీవవైవిధ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన సవాలు ఎదురౌతోంది. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, మానవ తప్పిదాల కారణంగా ఏర్పడుతున్న విధ్వంసానికి, మానవాళికి ఎనలేని నష్టం కలుగుతోంది. ఈ ప్రమాదాలను గుర్తించకుండా, వీటిని పరిష్కరించకుండా పేదరిక నిర్మూలన, అభివృద్ధి సాధ్యం కాదు. ఈ సమస్యలన్నిటినీ అధిగమించాలంటే పారిశ్రామికాభివృద్ధిని నగర పరిసరాలకు దూరంగా ఏర్పాటుచేయాలి. వాటి పరిష్కార మార్గాలను కనుగొనడం మా కర్తవ్యం.

64. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రజలు వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల కలిగే విధ్వంసాల దుష్ప్రభావానికి లోనవుతున్నారు. భూకంపాలు, వరదలు, తుఫానులు, దుమ్ము, ధూళి తుఫానులు, వేడిగాడుపులు, నీటి కొరత, వ్యాధులు, సముద్ర తీర ప్రాంతాల్లో కలిగే వ్యాధుల వంటివి మేము గుర్తించాము.

65. నగరాల్లో సహజవనరుల్ని పెంచడం, వాటిని సమర్థవంతంగా నిర్వహించడం మా కర్తవ్యం. అదే సమయంలో, నగర పర్యావరణాన్ని కాపాడటం, గ్రీష్మతాపాన్ని తగ్గించటం, వ్యర్థ వాయువుల్ని నిరోధించి, వాయు కాలుష్యాన్ని నివారించడం, విధ్వంసాల ఉధృతిని, ప్రమాదాలను తగ్గించటం, మౌలిక సదుపాయాలను కల్పించడం, పౌరులకు సేవలందించటం మా సంకల్పం.

66. డిజిటలైజేషన్, పరిశుభ్రమైన ఇంధన వనరులు, సాంకేతిక నైపుణ్యం వినియోగించుకుని, ఆకర్షణీయ నగరాల ఏర్పాటు, నవీనమైన రవాణా సౌకర్యాలను పెంచడం ద్వారా నగర పౌరుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడవచ్చని మా నమ్మకం. ఆ విధంగా తగు ప్రయత్నాలు చెయ్యాలని మా సంకల్పం.

67. బహుళ ప్రయోజనాల నిమిత్తం మంచి కనెక్టివిటీ, డిస్ట్రిబ్యూషన్ కలిగిన అంతర్జాలాన్ని ఉపయోగిస్తే విధ్వంసాలు, వాతావరణ మార్పులు, వరదలు, కరవుకాటకాలు, వేడిగాడ్పులు మొదలైన వాటి నుండి రక్షింపబడి మంచి బలమైన ఆహారాన్ని సంపాదించుకోవచ్చు. ఆహార భద్రత, పోషకాహార లోపాలను నివారించి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు. మంచి పరిసరాలను ఏర్పాటుచేసుకోవటం ద్వారా ధ్వని కాలుష్యాన్ని తగ్గించుకుని, జీవించదగిన, ఆకర్షణీయమైన నగరాలను సాధించుకోవచ్చని. మానవ మిత్రత గల జీవరాశుల్ని పరిరక్షించుకోవచ్చని మా విశ్వాసం. దాని కోసం దీక్షాబద్ధులమై ఉన్నాం.

68. పట్టణ డెల్టా కోస్తా ప్రాంతాలకు, పర్యావరణపరంగా సున్నిత ప్రాంతాలకు, ముఖ్యంగా రవాణాకు, అహార భద్రతకు ఆర్థిక సమృద్ధికి ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చెయ్యాలనేది మా సంకల్పం. అదే విధంగా ప్రణాళికకు, అభివృద్ధికి సరిపడే ప్రమాణాలు స్వీకరించి అమలుచెయ్యాలనేది మా సంకల్పం.

69. తీర ప్రాంతాలలో, మంచి ఆహ్లాదకరమైన పర్యావరణ సమతుల్యత కలిగిన పట్టణాలను అభివృద్ధి చేసేందుకు, అక్కడి ప్రజా సమూహాలను నివాసముంచేందుకు మేము నిర్ణయించాము. అంతేకాదు, పట్టణ శివార్లలో నివసించే జనాభాకు అవసరమయ్యే భూమిని మాత్రమే వినియోగించి, భూమి దుర్వినియోగాన్ని అరికట్టి, అనుత్పాదకతనూ, పర్యావరణ రాహిత్యాన్నీ నిరోధించటం మా కర్తవ్యం.

70. ప్రజలకు అవసరమయ్యే వస్తువులు, మౌలిక సేవలు స్థానికంగానే లభ్యమయ్యేలా చూసేందుకు మద్దతునివ్వాలని, ఎక్కడి వనరులు అక్కడే ఉపయోగపడేలా చేయడానికి సహాయపడాలని, నీరు, విద్యుత్తు, ఆహారము, ఇతర సామగ్రి వంటివి సుదూర ప్రాంతాల నుంచి తెచ్చుకునే బాధల నుంచి విముక్తి కల్గించాలనేది మా సంకల్పం. తద్వారా స్థానికులకు కష్టాలు తగ్గుతాయని మా విశ్వాసం.


Abu Dhabi, United Arab Emirates

71. భూమి, నీరు (మహాసముద్రాలు, సముద్రాలు, మంచినీరు), ఇంధనశక్తి, అడవులు, ఆహారము వంటి మానవ ప్రయోజనకారులను సమర్థంగా నిర్వహించడం, పర్యావరణ హానికరమైన ధ్వని, అన్ని రకాల వ్యర్థ పదార్థాలు, విషపూరిత రసాయనాలు, గాలి, వాతావరణ కాలుష్య కారకాలు, గ్రీన్ హౌస్ వాయువులు, ధ్వని కాలుష్యము వంటి వాటి ప్రభావాన్ని తగ్గించడం ఈనాడు మన ముందున్న సవాళ్ళు.

72. దీర్ఘకాలిక పట్టణ ప్రణాళికకు, ప్రాంతాల అభివృద్ధికి, మేము కట్టుబడి ఉన్నాం. సమగ్ర జలవనరుల నిర్వహణ, పట్టణాలు, గ్రామాల మధ్య అనుసంధానాన్ని దృష్టిలో ఉంచుకుని, లబ్దిదారులను, సామాజిక వర్గాలను భాగస్వాముల్ని చేయడం మా సంకల్పం.

73. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే జలవనరుల్ని సంరక్షించుకోవటం, వాడకం తగ్గించటం, వ్యర్థజలాల్ని శుద్ధిచేయటం, నీటి వృధాను అరికట్టటం, నీటికి పునర్వినియోగించడం, నీటి నిల్వను పెంచటం, ఇంకుడుగుంతల్ని ప్రోత్సహించటం వంటి చర్యల ద్వారా నీటి సమర్థ నిర్వహణ చేపట్టేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

74. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యర్థాల నిర్వహణను చేపట్టడం ద్వారా వృథాను తగ్గించటం, వ్యర్థాలను రీసైక్లింగ్ చేయటం, ఇంధనంగా మార్చటం, తద్వారా మంచి ఫలితాలు రాబట్టటం మా సంకల్పం. అదే విధంగా సముద్ర కాలుష్యాన్ని నివారించి తీరప్రాంతాల్లోని వ్యర్థాల నిర్వహణ కూడా మా బాధ్యతగా గుర్తిస్తున్నాం.

75. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ పాలనా వ్యవస్థలే ఇంధనాన్ని, ఇంధన నిర్వహణనూ సమర్థవంతంగా చేయగలవని మేము నమ్ముతున్నాం. అందుకే వాటిని ప్రోత్సహించి కర్బన ఉద్గారాలను తగ్గించి, వివిధ రంగాల్లో ఉత్పత్తిని పెంచటం, కొత్త ఉద్యోగాల కల్పనకు బాటలు వేసి ప్రజారోగ్యాన్ని సంరక్షించుకోవటం, ఇంధన సరఫరాపై పెడుతున్న వృథా ఖర్చును తగ్గించటం మా సంకల్పం.

76. భవన నిర్మాణాలకు అవసరమైన ముడి పదార్థాలు, భూమి, కాంక్రీటు, ఇనుము, కలప మొదలైన సహజవనరులను ప్రయోజనకరంగా వాడుకోవటం, వ్యర్థ పదార్థాలను సురక్షితమైన రీతిలో మరల వినియోగించుకునేలా విధి విధానాలు చేపట్టడం వంటివి చెయ్యాలని మా సంకల్పం.

77. విస్తరిస్తున్న నగరాల పరిధిని, అక్కడి జనావాసాల్ని పటిష్టపరచటం ద్వారా నాణ్యత కలిగిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచటం, లింగ, వయో సంబంధిత విధానాలను అమలుపరచి, పర్యావరణపరమైన మార్గాల గుండా 2015-2030 సంవత్సరాలకు అనుగుణమైన సెండాయ్ ప్రణాళికను అనుసరించి ప్రమాదాలను తగ్గించటం, ముఖ్యంగా మురికివాడలు ప్రమాదాలకు అనువుగా ఉండే స్థలాలైనందువల్ల అక్కడి ఇళ్లు, సంఘాలు, సంస్థలు, ఆ ప్రమాదాల ప్రభావం లేకుండా చూడటం మా కర్తవ్యం. ప్రాంతీయ పాలనా వ్యవస్థలు, లబ్దిదారుల సమన్వయంతో వీటిని సాధించటం మా పూనిక.

78. ప్రజల్లో ప్రమాదాల పట్ల అవగాహన తీసుకురావటం, సమాజం ద్వారానే ప్రజలను ప్రమాదాల నుంచి పలాయనం చిత్తగించకుండా రక్షించుకునే దారులు వెతుక్కోవటం, ప్రకృతి వైపరీత్యాలు, మానవకల్పిత ప్రమాదాలు, వివాదాలు మొదలైన వాటి నుంచి సకాలంలో సురక్షితంగా బయటపడి పర్యావరణ హితమైన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవటం, విధ్వంసాలు, ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చి మళ్ళీ "పునర్నిర్మాణం" అనే సిద్ధాంతాలను అనుసరించి భవిష్యత్తు ప్రణాళికను రచించుకోవటం మా సంకల్పం.

79. అంతర్జాతీయ, జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ వాతావరణ చర్యలకు, వాతావరణ మార్పులకు లోనైన నగరాలు, అక్కడ నివసించే ప్రజలు లబ్దిదారులను ప్రోత్సహించటం మా కర్తవ్యం. అన్ని రంగాల నుంచి వెలువడే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల దుష్ప్రభావాలను తగ్గించేలా మద్దతు పలకటం కూడా మా కర్తవ్యం. ఇవన్నీ వాతావరణ మార్పులపై ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పారిస్‌లో జరిగిన ఒప్పందం ఏర్పరచిన లక్ష్యాలకు లోబడి ప్రపంచ సగటు ఉష్ణోగ్రతను రెండు డిగ్రీల సెల్సియస్

తగ్గించటం, పారిశ్రామిక స్థాయిలో 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువయ్యేందుకు చేసే ప్రయత్నాలకు మద్దతునివ్వడానికి మేము కట్టుబడి ఉన్నాం.

80. మధ్యకాలిక స్థాయి నుంచి దీర్ఘకాలిక స్థాయిలో ప్రణాళికను అమలుచేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. నగరాల వాతావరణాన్ని మదింపు చేసి వాటి ప్రభావం ప్రణాళిక విధివిధానాలపై, కార్యక్రమాలపై, నగర ప్రజలపై, శివార్లపై ఉండే విధంగా, పర్యావరణ పద్ధతిని పునర్లిఖిస్తాం.

## ప్రణాళిక శక్తివంతంగా అమలు

81. నూతన పట్టణీకరణ అజెండా విధాన రూపకల్పన కోసం జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ స్థాయిలో ప్రణాళిక అమలులో ప్రజలు భాగస్వాములయ్యేందుకు, నిర్వహించేందుకు, కార్యక్రమాలలో ప్రభుత్వాల సహకారమూ, ప్రయత్నాలూ అవసరమని గుర్తించాం.

82. స్థిరమైన పట్టణీకరణకు, నూతన పట్టణీకరణ అజెండాను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చేందుకు, అమలు చేయడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు, వాటాదారులు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల బ్యాంకులు, వాటి అనుబంధ అభివృద్ధి బ్యాంకుల సహకారం, సమన్వయం పెంచడానికి, అంతర్జాతీయ స్థాయిలోని, ఇంకా అనేక స్థాయిల్లో ఉండే ఆర్థిక సంస్థలు, అభివృద్ధి భాగస్వాములు, వారు చేపట్టే కార్యక్రమాలు, వ్యూహాలు పర్యావరణ ఒప్పందాలను మేము ఆహ్వానిస్తున్నాం.

83. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధికి ఐక్య రాజ్య సమితి రూపొందించిన సమన్వయ వ్యవస్థను మరింత మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మేము దృఢంగా నమ్ముతున్నాం. అజెండా 2030 లోని పేరా 88లో చెప్పిన విధంగా అమలు, దాన్ని నివేదిక రూపంలో ఇవ్వాల్సిన విధానం ఉండాలని మా దృఢ విశ్వాసం.

84. అంతర్జాతీయ చట్టాలకు, ఐక్య రాజ్య సమితి నియమావళికి, ఆర్థిక, వాణిజ్య ప్రమాణాలకు అనుగుణంగాలేని సంస్థలకు అమలు బాధ్యతలను ఏకపక్షంగా అప్పగించవద్దని దేశాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. సామాజిక, ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా ఐక్య రాజ్య సమితి చేస్తున్న ప్రయత్నాల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కలిగే విజయానికి ఆటంకం ఏర్పడవచ్చని ఆందోళన చెందుతున్నాం.

## పట్టణ పాలనకు సహకరించే నియామవళి రూపకల్పన

85. స్థానిక అధికార వ్యవస్థల వికేంద్రీకరణ విధానాలను పటిష్ఠం చేసేందుకు తీసుకుంటున్న చర్యలకు, మౌలిక సేవలందించేందుకు ఐక్య రాజ్య సమితి పాలనా మండలి తయారుచేసిన తీర్మానాలలో 2007[15]వ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన తీర్మానం 21/3 మరియు 2009[16] వ సంవత్సరం ఏప్రిల్ 3వ తేదీన చేసిన తీర్మానం 22/8లను మేము ఆహ్వానిస్తున్నాం.

86. నూతన పట్టణీకరణ అజెండాను సమర్ధవంతంగా అమలుచేయడానికి సమగ్ర పట్టణాభివృద్ధి విధానాలు, ప్రణాళికలలో భాగంగా జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ సంస్థాగత పరిధులలో పారదర్శకమైన, బాధ్యతాయుతమైన ఆర్థిక యంత్రాంగాలను మేము నిర్వహిస్తాం.

87. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ పాలనా వ్యవస్థల మధ్య సమన్వయాన్నీ, సహకారాన్నీ సాధించేందుకు, వాటి అర్హతను స్పష్టంగా వివరించి, పరికరాలను, వనరులను ప్రభుత్వంలోని ప్రతీ స్థాయికి అందిస్తాం. తద్వారా వాటి మధ్య బలమైన బంధాన్ని ఏర్పరుస్తాం.

---

15 జనరల్ అసెంబ్లీ, అరవై-రెండవ సదస్సు, అనుబంధం నెం.8 (ఎ/62/8), అనుబంధం I యొక్క అధికారిక రికార్డులు చూడండి.

16 ఇబిడ్, అరవై-నాల్గవ సదస్సు, అనుబంధం నెం.8 (ఎ/64/8), అనుబంధం I.



Jakarta, Indonesia - AsiaTravel ©

88. గ్రామీణాభివృద్ధి, భూమి వినియోగం, ఆహార భద్రత, పౌష్టికత, సహజ వనరుల నిర్వహణ, పౌర సేవల కల్పన, నీరు, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణం, ఇంధనశక్తి, గృహ వసతి, రవాణా సౌకర్యాలు, వివిధ దేశాల రాజకీయ పరిపాలన, వాటి పరిధులు, వాటిని బలోపేతం చేసేందుకు అవసరమైన మార్గాలు, విభాగీయ విధానాల లక్ష్యాలు, గమ్యాలు అన్నింటినీ మేము సాధిస్తాం.

89. సమానత్వమూ, వివక్షలేని సమాజం అనే ఉత్కృష్ట అంశాల ఆధారంగా ప్రభుత్వాలు న్యాయపరమైన, విధాన నియమావళి పరిధిలో శాసనకర్తలు, విధాన నిర్ణేతలు, పట్టణాభివృద్ధి అమలు కోసం వికేంద్రీకరణ పద్ధతుల కోసం జాతీయ విధానాలను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటాం.

90. ధ దేశాల చట్టాలను అనుసరించి జాతీయ, ఉపజాతీయ, స్థానిక ప్రభుత్వాలు ఆయా స్థాయిలలో, మహానగర పాలక వ్యవస్థలో సమర్ధవంతంగా, శక్తివంతంగా అమలు చేసేందుకు, అదే విధంగా సరిహద్దులను దాటి విధాన నిర్ణయాలు తీసుకుంటూ, వాటిని పనిచేయించేందుకు, ఉపజాతీయ, స్థానిక స్థాయిలో ఒక నమ్మకమైన ఆజమాయిషీ వ్యవస్థ అవసరమవుతుంది. వనరులు, ప్రాంతాల ఇబ్బందుల పరిష్కారం, రుణాలు తీసుకున్నట్టయితే వాటిని నిర్వహించటం ఈ అజమాయిషీ వ్యవస్థ చేపడుతుంది. ఈ విషయంలో మహిళా భాగస్వామ్యం బృహత్తర పాత్ర పోషించగలుగుతుంది. సమాన హక్కుల కోసమే కాకుండా, నాయకత్వ పటిమతో నిర్ణయాలను తీసుకుని స్థానిక ప్రభుత్వ వ్యవస్థలకు సరైన దిశా నిర్దేశం చేయగలదు. అందుకే, మేము జాతీయ చట్టాలకనుగుణంగా పనిచేస్తూ, పటిష్టంగా అమలుచేస్తాం.

91. జాతీయ చట్టాలకు, విధివిధానాలకు తగినట్టు, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా అధికార, నిర్వహణా వ్యవస్థలు ఉంటాయి కాబట్టి వాటికి మా మద్దతు ఉంటుంది. స్థానిక ప్రభుత్వాలు తయారుచేసిన నియమనిబంధనల పరిధిలో ఆయా సామాజిక వర్గాలు, పౌర సమాజాలు, ప్రైవేటు రంగ సంస్థలు,

మౌలిక సేవలు, మౌలిక సదుపాయాలను అందిస్తాము. అందువల్ల ఆ లక్ష్యాలను, బాధ్యతలను, ఆయా యంత్రాంగాలను స్పష్టంగా వివరించి, మద్దతునిస్తాం.

92. పట్టణాభివృద్ధికి అన్ని స్థాయిలలో భాగస్వాముల వయసును నిర్ధారించి వారిని ప్రోత్సహిస్తాం. ఆ పథకాలను రూపొందించడంలోను, బడ్జెట్ రూపకల్పనలోను, అమలుపరచడంలోను, మదింపు చేయటంలోను, సమీక్షించటంలోను, ప్రభుత్వాలకు, పౌర సమాజానికి మధ్య ప్రత్యక్ష భాగస్వామ్యానికి ఈ యంత్రాంగం బాటలు వేస్తుంది. విశాల ప్రాతిపదికన, సుసంపన్నమైన వనరులు కలిగిన శాశ్వత యంత్రాంగంగా, వేదికగా ఇది రూపొందుతుంది. సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని, డేటా సొల్యూషన్స్‌నీ వినియోగించుకుంటూ ఈ యంత్రాంగం పనిచేస్తుంది.

**పట్టణ ప్రాదేశిక అభివృద్ధి ప్రణాళిక మరియు నిర్వహణ**

93. పట్టణ, ప్రాదేశిక ప్రణాళికపై అంతర్జాతీయ మార్గదర్శకాలలో ఉన్న పట్టణ మరియు ప్రాదేశిక ప్రణాళిక కోసం, ఐక్యరాజ్య సమితి ఆవాస పాలక మండలి 23 ఏప్రిల్ 2015[17] నాడు ఆమోదించిన తీర్మానం 25/6 ప్రకారం సూత్రాలు, వ్యూహాలను మేము గుర్తించాము.

94. స్వల్పకాలిక అవసరాలను, పోటీతత్వ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక ఆశయాలను, జీవన నాణ్యత, నిలకడైన పర్యావరణంతో కలిసే విధంగా సమీకృత ప్రణాళికను మేము అమలుచేస్తాం. కాల క్రమంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులను మార్చడానికి సర్దుబాటు చేయడానికి మా ప్రణాళికల్లో నమ్యతను కల్పించడానికి కూడా కృషిచేస్తాము, ఈ పథకాలను మేము అమలు చేస్తాం, క్రమబద్ధంగా అంచనా వేస్తాం, టెక్నాలజీలో నూతన విధానాలను ప్రవేశపెట్టి, మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించే ప్రయత్నాలు చేస్తాం.

---

17 ఇబిడ్, డెబ్భైవ సదస్సు, అనుబంధం నెం.8 (ఎ/70/8), అనుబంధం

95. నగరాలు, మానవ నివాసాల వివిధ స్థాయిల మధ్య సహకారం, పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడం, సమీకృత, పాలి సెంట్రల్, సమతుల్య ప్రాదేశిక అభివృద్ధి విధానాలను, ప్రణాళికలను అమలు చేయడానికి మేము మద్దతు ఇస్తాము. ఆహార భద్రత, పోషకాహార వ్యవస్థలను మెరుగుపరచడంలో చిన్నతరహా, మధ్యతరహా నగరాలు, పట్టణాల భూమిక చాలా ఉంటుంది. సరసమైన, తగినంత, స్థిరమైన సురక్షిత గృహాలకు, మౌలిక సదుపాయాల కల్పనకు, సేవలకు ప్రగతిని అందించడం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య నిరంతరాయంగా సమర్థవంతమైన వాణిజ్య సంబంధాలు కల్పించడం, చిన్న స్థాయి రైతులు, మత్స్యకారులను స్థానిక, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి గొలుసు మార్కెట్లు, స్థిరమైన ఆహార భద్రతకు దోహదపడటానికి స్థానిక మార్కెట్లు వాణిజ్యం యొక్క నెట్‌వర్క్‌లు మరియు అందుబాటులో ఉండే నెట్‌వర్క్‌ల ద్వారా పట్టణ వ్యవసాయం, అలాగే బాధ్యత, స్థానిక స్థిరమైన వినియోగం, ఉత్పాదనలకు సామాజిక పరస్పర చర్యలకు మేము మద్దతు ఇస్తాము.

96. నగర, మహా నగర ప్రాంతాల ప్రణాళికలతో సహా స్థిరమైన పట్టణ, ప్రాదేశిక ప్రణాళికల అమలు, అన్ని పరిమాణాల పట్టణ ప్రాంతాలు, వాటి పరిమిత గ్రామీణ పరిసర ప్రాంతాల మధ్య సమన్వయాలను పరస్పర చర్యలను మేము ప్రోత్సహిస్తాము, వాటిలో పరిధిని-మించి మరియు స్థిరమైన ఆర్థిక ఉత్పత్తి ఉత్పాదనను ప్రోత్సహించే స్థిరమైన ప్రాంతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మేము సహకరిస్తాము. పట్టణ గ్రామీణ పరంపరలో సమాన ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఈ విషయంలో, పురపాలక, మెట్రోపాలిటన్ పాలనా పనులను నిర్వహించడానికి, ప్రజా సేవల పంపిణీని, స్థానిక, ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి సమర్థవంతమైన సాధనంగా కార్యాచరణ ప్రాంతాల్లోను పట్టణ ప్రాంతాల్లోని పట్టణ-పరస్పర భాగస్వామ్యాలను, అంతర్-మున్సిపల్ భాగస్వామ్య విధానాలను ప్రోత్సహించాలన్నది మా సంకల్పం.


Barcelona, Spain

97. మురికివాడల్నీ, అనధికారిక స్థావరాలను మెరుగుపరచడం, అధిక స్థాయి భవనాలు, బహిరంగ స్థలాలను అందిచడం, సమగ్రంగా పాల్గొనే పద్ధతులన్నిటినీ ప్రోత్సహించడం ద్వారా, తగిన పట్టణ ప్రాంతాల్లో పునరుద్ధరణ, పునరుత్పత్తిలను పట్టణ ప్రాంతాల్లో పునర్నిర్వహించటం, వాటాదారులు నివసించే ప్రజలు, సాంప్రదాయిక వారసత్వాన్ని కాపాడుతూ, పట్టణ విస్తరణను నివారించుకుని, సామాజిక ఆర్థిక వేర్పాటును, పునరుద్ధరణను తప్పించడం మా విధి.

98. మేము సమీకృత పట్టణ, ప్రాదేశిక ప్రణాళికను ప్రోత్సహిస్తాం. అంతేకాకుండా ప్రణాళికాబద్ధంగా పట్టణాల విస్తరణను, అది కూడా సమతుల్యమైన, సమర్థవంతమైన, స్థిరమైన పద్ధతుల్లో భూమినీ, సహజవనరుల్నీ, వినియోగించుకోవడానికి తగిన రీతిలో అనుసంధానాన్నీ, లభ్యమయ్యే ప్రదేశాన్ని, సామాజిక ఆర్థిక ప్రాంతాలను ఉపయోగించుకోవటం, దాని ద్వారా పట్టణాల పరిధి విస్తరణను నివారించటం, రాకపోకల సవాళ్ళనీ, అవసర సేవలను బట్వాడా చేసేందుకు అయ్యే ఖర్చును ఆ మేరకు తగ్గించటం వంటివి చెయ్యాలన్నది మా లక్ష్యం.

99. అన్నింటికీ నాణ్యమైన ప్రాథమిక సేవలు, ప్రజా స్థలాలకు లభ్యత, భద్రత, దానిని పెంపొందించటం, సామాజిక అంతర్జాల సంబంధ పరస్పర చర్యలు తీసుకుంటూ ప్రశంసలను పొందటం ద్వారా సరసమైన గృహ ఎంపికల ద్వారా ఒక సామాజిక మిశ్రమాన్ని సులభతరం చేసే విధంగా, పట్టణ ప్రణాళిక వ్యూహాలను అమలుచేయడానికి మేము మద్దతునిస్తాం. వైవిధ్యం, పట్టణ హింసకు గురైన ప్రాంతాల్లో సేవా పంపిణీ నిపుణులకు, సాముదాయాలకు సరైన శిక్షణ, మద్దతును ఇవ్వడానికి మేము చర్యలు తీసుకుంటాం.

100. భద్రతకు అనువైన, నాణ్యమైన, ఓ పద్ధతి ప్రకారం రూపకల్పన చేసిన వీధుల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తాం. ఎటువంటి హింసాత్మక చర్యలకు, లైంగిక వైధింపులకు, స్త్రీ పురుష సంబంధమైన హింసకు వీలుకాని, ప్రజల జీవన ప్రమాణాలను బట్టి, అవసరమైన మార్కెట్లు, వాణిజ్య సంస్థల ఏర్పాటును మేము సమర్థిస్తాం. లాభాపేక్ష

లేని కమ్యూనిటీ వ్యాపారానికి మద్ధతునిచ్చి, ప్రజలందరూ నడకదూరంలో ఉండే విధంగా వీటిని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటాం. దీని ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్నీ, క్షేమాన్నీ కాపాడుకునే విధంగా ఉంచాలన్నది మా అభిలాష.

101. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను, విపత్తుల ప్రమాదాన్నీ తగ్గించటం, శీతోష్ణస్థితి మార్పుల పునఃసమీక్ష, పట్టణ, ప్రాదేశిక అభివృద్ధి, ప్రణాళికా పద్ధతుల పర్యవేక్షణ వంటి చర్యలను ఏకీకృతం చేస్తాము. భవనాలు మరియు నిర్మాణం, సేవలు మరియు మౌలిక సౌకర్యాలు, స్వభావం ఆధారిత పరిష్కారాలు చేపడతాం. మేము రంగాలలో సహకారాన్ని, సమన్వయతను ప్రోత్సహిస్తున్నాము. ప్రస్తుత మరియు భవిష్యత్ ప్రజా సౌకర్యాల స్థానానికి సంబంధించి ప్రమాద అంచనాలకు విపత్తు ప్రమాదం తగ్గింపు, ప్రతిస్పందన ప్రణాళికలను అభివృద్ధి చేయటానికి, తగినంత ఆకస్మిక తరలింపు విధానాలను రూపొందించడానికి స్థానిక అధికారుల సామర్ధ్యాలను బేరీజు వేస్తాము.

102. పట్టణ ప్రణాళికను, రూపకల్పనను, జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ స్థాయిలోని పట్టణ రూపశిల్పులకు శిక్షణనిచ్చి వారిని నిపుణులుగా తయారుచేసేందుకు కృషిచేస్తాం.

103. పట్టణ భద్రతకు ప్రాధాన్యమిచ్చి దానికి సంబంధించిన చర్యలను చేపడతాం. తద్వారా నేరాలు, హింసలను నియంత్రిస్తాం. ఉగ్రవాదం, ఉగ్రవాదానికి ఊతమిచ్చే తీవ్రవాదాన్ని నిర్మూలించటం మా ధ్యేయం. స్థానిక ప్రజలతో, సమాజాలతో, కళాకారులతో సమన్వయమై వీటిని సాధించేందుకు కృషిచేస్తాం. మురికివాడల్నీ తదితర సమూహాల ప్రజల్నీ కలుపుకుంటూ, తమ తమ సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి అభివృద్ధి పథకాలను అమలుచేయటం వంటి కార్యక్రమాల ద్వారా భద్రతకు ఎదురయ్యే సవాళ్ళను అధిగమిస్తాం.

104. పటిష్ఠమైన నిర్వహణా నియమావళిని రూపొందించి ఆ పరిధిలో న్యాయపరమైన సమస్యలు వచ్చినపుడు వాటికి స్పందించి సమాధానమిచ్చే బాధ్యత కలిగిన సంస్థలను ఏర్పాటుచేస్తాం. ఆ సంస్థల ద్వారా భూమి రిజిస్ట్రేషన్లు, ఆస్తి రిజిస్ట్రేషన్లు, సరైన రీతిలో భూమి వినియోగాన్ని తగిన



Hyderabad, Telangana, India - Ryan ©

విధంగా నిర్వహిస్తాం. వివిధ యంత్రాంగాల ద్వారా ఆయా స్థానిక ప్రభుత్వాలకు, వాటాదారులకు సమాచారమందించి, భూముల, ఇళ్ళ వివరాలు, వాటి విలువలు తెలుసుకునేందుకు సహకరిస్తాం. విశ్వసనీయమైన పద్ధతిలో, కాలానుగుణంగా, సమయానుకూలంగా ఆ రికార్డుల నిర్వహణ ఉంటుందని హామీ ఇస్తున్నాం. ఎటువంటి వివక్ష లేకుండా, అన్ని రకాల ఆదాయాల వారికి, వయసుల వారికి, జాతుల ప్రజలు, దివ్యాంగులు తదితర వర్గాల ప్రజలందరూ సంతృప్తి చెందే విధంగా ఆ సమాచారం అందిస్తాం.

105. సముచితమైన నివాస గృహం, ప్రజల హక్కు యొక్క భాగం కనుక ప్రజలకు ఆ హక్కును ప్రగతిశీలపరంగా మేము ప్రోత్సహిస్తాము. అన్ని స్థాయిలలో హౌసింగ్ విధానాలను మేము అభివృద్ధి చేస్తాము, అమలుచేస్తాము. పాల్గొనే ప్రణాళికను చేర్చడం, సబ్సిడీ సూత్రాన్ని వర్తింపజేయటం, జాతీయ, ఉపజాతీయ, స్థానిక అభివృద్ధి వ్యూహాల, భూ విధానాలు, గృహాల సరఫరా మధ్య హేతుబద్దతను నిర్ధారించడానికి కృషిచేస్తాం.

106. సామాజిక చేరిక, ఆర్థిక ప్రభావం, పర్యావరణ రక్షణ సూత్రాల ఆధారంగా మేము గృహ విధానాలను ప్రచారం చేస్తాము. సరసమైన, స్థిరమైన గృహాలకు ప్రభుత్వ వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి, తగిన మౌలిక సదుపాయాలతో కూడిన నగరాల కేంద్రీకృత మరియు ఏకీకృత ప్రాంతాలలో భూమి, సామాజిక చేరికల కోసం మిశ్రమ ఆదాయాభివృద్ధిని ప్రోత్సహిస్తాము.

107. అద్దె, ఇతర పదవీకాల ఎంపికలు, అలాగే ఇరుగు పొరుగు ఇళ్ళు, సామాజిక భూమి వంటి సహకార పరిష్కారాలు, సరసమైన, స్థిరమైన గృహాల ఎంపికలను లభ్యతను ప్రోత్సహించే విధానాలు, సాధనాలు, యంత్ర సంబంధమైన సహాయం, ఆర్థిక సహాయం నమూనాల అభివృద్ధిని మేము ప్రోత్సహిస్తాము. ముఖ్యంగా తక్కువ ఆదాయ సమూహాలకు గృహాల సరఫరా పెంచడానికి, వెలివేతకు, నిర్హేతుకంగా బలవంతపు తొలగింపులకు గురైన ప్రజల స్థానభ్రంశం నివారించడానికి, గౌరవనీయమైన జీవితాన్ని పునఃప్రారంభించడానికి, దరిమిలా

ఏర్పడే సంబంధిత పరిణామాలను పరిష్కరించడానికి మేము సహకరిస్తాము. మురికివాడలని, అనధికారిక స్థావరాలను క్రమబద్ధీకరించి మెరుగుపరచడానికి నిర్వహించే కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధతో మద్దతునిస్తాం. అలాగే సమూహ నివాసల నిర్మాణానికి, స్వీయ నిర్మాణ పథకాలకు మద్దతునిస్తాం.

108. స్థానిక సమీకృత ఇళ్ళ నిర్మాణ విధానాలకు, వాటి అభివృద్ధికి, వారి విద్య, ఉద్యోగాలు, ఆరోగ్యం వంటి అవసరాల మధ్య బలమైన బంధాలనేర్పరచడానికి సహకరిస్తాం. అంతేకాకుండా, ఊరికి దూరంగా విసిరేసే వివక్షా ధోరణిని తీవ్రంగా ప్రతిఘటించి, హింసాత్మక చర్యలతో పోరాడేందుకు ప్రజలకు మద్దతునిస్తాం. వీటన్నింటికీ స్థిరమైన నివాసమే ప్రాతిపదికగా గుర్తించాం.

109. ఆర్థిక, మానవ వనరుల కేటాయింపులను, తగిన విధంగా మురికివాడలు, అనధికారిక స్థిరనివాసాల నివారణకు, భౌతిక, పర్యావరణ మెరుగుదలలకు మించిన వ్యూహాలతో, మురికివాడలు, అనధికారిక స్థావరాలు నగరాల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిణామాలతో విలీనమైపోయాయి. ఈ వ్యూహాలను, స్థిరమైన, తగిన, సురక్షితమైన తక్కువ ఖరీదు గల గృహాలకు, ప్రాథమిక సామాజిక సేవలు సురక్షితంగా, కలుపుకుని, అందుబాటులోకి తెచ్చి ఆకుపచ్చని బహిరంగ స్థలాలకు దారులు వేసేందుకు కృషిచేస్తాం. వారు పదవీకాల భద్రతను, దాని క్రమబద్ధీకరణను ప్రోత్సహించాలి. సంఘర్షణ నివారణ నిమిత్తం మధ్యవర్తిత్వం కోసం చర్యలు తీసుకునేలా సహకరిస్తాం.

110. మురికివాడలు, అనధికారికంగా ఏర్పరచుకున్న స్థిరనివాసాలలో నివసిస్తున్న ప్రజల నిష్పత్తి తగ్గించడం కోసం, వారి జీవన పరిస్థితుల మెరుగుదల కోసం గతంలో జరిగిన ప్రయత్నాల నుండి సాధించిన అనుభవాల్లోంచి తీసుకున్నందుకు వారికి మద్దతునిస్తాం.

111. గృహ నిర్మాణ రంగంలో సరిపడినన్ని, అమలుచేయగలిగినన్ని నియమ నిబంధనలు, చట్టాలు, ప్రమాణాలు, అభివృద్ధి చేయడానికి అవసరమైన అనుమతులు, భూమి, దాని వినియోగ చట్టాలు, శాసనాలు, ప్రణాళికా నిబంధనలు,

ఊహాగానాలు, ప్రత్యామ్నాయాలను నివారించటం, గృహవసతి లేకపోవటం వంటి అంశాలలో అమలు చేసి మేము అభివృద్ధి చేస్తాము. నిరాశ్రయులను, నిర్హేతుకంగా బలవంతపు తొలగింపులను నివారించి స్థిరత్వం, నాణ్యత, ఆరోగ్యం, భద్రతా సౌలభ్యాన్ని, ఇంధన వనరుల సామర్థ్యాన్ని తిరిగి నిలబెట్టుకోవడానికి కూడా మేము ప్రోత్సహిస్తాము.

112. జాతీయ, ప్రాంతీయ, స్థానిక స్థాయిలో ప్రాథమ్యతా పద్ధతిలో సమయానుకూలమైన విశ్వసనీయమైన విభేదిత వివరాల ఆధారంగా గృహాల సరఫరాను, డిమాండ్‌ను విశ్లేషించి, నిర్దిష్ట సామాజిక, ఆర్థిక, పర్యావరణ మరియు సాంస్కృతిక పరిణామాలను పరిగణనలోకి తీసుకుని మద్దతునిస్తాం.

113. రహదారి భద్రతకు ప్రాధాన్యమిచ్చి మెరుగుపరడానికి తగిన చర్యలు తీసుకుంటాం. వాటిని రవాణా సౌకర్యాల ప్రణాళికకు, రూపకల్పనకు కలుపుతాం. ప్రజలకు వీటికి సంబంధించిన అవగాహన తీసుకువచ్చి భద్రతా వ్యవస్థను ప్రోత్సహిస్తాం. దీనికి రహదారి భద్రతా చర్యల దశాబ్దిగా నామకరణం చేస్తాం. మహిళలందరికీ, ముఖ్యంగా బాలబాలికలకు యువతరానికి, వయోవృద్ధులకు, అంగవైకల్యం ఉన్నవారికి ఈ చర్యల లక్ష్యాన్ని వివరిస్తాం. అదే విధంగా పాదచారుల, సైక్లింగ్ చేసే వారి భద్రత, వారి ఆరోగ్యంపై శ్రద్ధ కనబరచి, గాయాలబారిన పడకుండా అవగాహన తీసుకువస్తాం. ప్రమాదాలను నివారించడం ద్వారా దీనిని సాధించవచ్చని మా నమ్మకం. రోజురోజుకీ పెరిగిపోతున్న మోటారు సైకిళ్ళ ప్రమాదాలు, వాటివల్ల కలుగుతున్న మరణాలు ప్రపంచమంతటా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పెరిగిపోతూ తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయి. అదే విధంగా పాఠశాలలకు వెళ్ళే ప్రతీ విద్యార్థి భద్రత మాకు ప్రధానమే.

114. నగరాలు, మానవ నివాసాలలో సాంఘిక, ఆర్థిక కార్యకలాపాలలో అర్థవంతమైన పాత్ర పోషించటం, రవాణా, చలనశీలత ప్రణాళికలను సమగ్రపరచటం ద్వారా సురక్షితమైన వయస్సు, స్త్రీ, పురుషుల పరంగా ప్రతిస్పందించే విధంగా, చవకైన విధంగా భూమి ఉపరితల, సముద్ర రవాణా వ్యవస్థలన్నీ ఉంటాయని

ప్రచారం చేస్తాము. పట్టణ, ప్రాదేశిక ప్రణాళికలు, విస్తృత శ్రేణి రవాణాలను ప్రోత్సహిస్తాం:

(ఎ) బహిరంగ రవాణాకు అందుబాటులో ఉండే విధంగా, సురక్షితమైన, సమర్ధవంతమైన, సరసమైన మౌలిక సదుపాయాలలో గణనీయమైన పెరుగుదలకు, నడకను సైక్లింగ్‌కు, ప్రైవేటు మోటారు రవాణాకు ప్రాధాన్యతనివ్వడం;

(బి) పేదవారు చవకైన ధరల్లో ఉపయోగించుకునే రవాణా పద్ధతులను అభివృద్ధి చేయటం, అంతేకాకుండా వారు ఒకచోట నుండి మరొక చోటకు వెళ్ళక్కర్లేకుండా ఉన్న చోటనే ఉపాధి వెతుక్కునే విధంగా ప్రోత్సహించటం, మిశ్రమ ఆదాయ గృహాలను, సేవల మిశ్రమాన్ని తగ్గించే "రవాణా-ఆధారిత అభివృద్ధి" కి మద్దతునివ్వడం;

(సి) ఉత్తమమైన, సమన్వయ రవాణాను తదనుగుణంగా భూమిని ఉపయోగించే ప్రణాళిక ప్రయాణ అవసరాలు, రవాణా అవసరాల తగ్గింపుకు దారితీస్తుంది. నగరాలకు, పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాల నుండి జలమార్గాల ద్వారా అనుసంధానం పెంచడం, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు, చిన్న ద్వీపాల్లోను తీరప్రాంతాల్లోనూ ఉన్న నగరాల కోసం ఇది అవసరం;


(డి) పట్టణ ప్రాంతాల్లోని సరుకు ప్రణాళిక, లాజిస్టిక్స్ ఆలోచనలు ఉత్పత్తులకు, సేవలకు సమర్ధవంతమైన బాటలు వేస్తాయి. పర్యావరణంపై వాటి ప్రభావాన్ని తగ్గించి, నిరంతరాయంగా ఆర్థికవృద్ధిలో పాలుపంచుకుంటూ నగరం దీర్ఘకాల మనుగడలో సహాయపడతాయి.

115. జాతీయ, ఉపజాతీయ, స్థానిక స్థాయిలలో నగరాల, మెట్రో నగరాల రవాణా పథకాలు అభివృద్ధి చెందేందుకు అవసరమైన యంత్రాంగాలను తయారుచేయడానికి తగు చర్యలు తీసుకుంటాం. అలాగే పర్యావరణంపై వాటి ప్రభావాన్నీ, ఆర్థిక వ్యవస్థనీ, సామాజిక ఏకత్వాన్నీ, జీవన ప్రమాణాల్నీ, రహదారి భద్రతనీ, ప్రజారోగ్యాన్నీ, వాతావరణ మార్పులపై తీసుకుంటున్న చర్యలను అంచనా వేస్తాం.

116. పట్టణ ప్రాంతాల్లోను, మెట్రో నగర ప్రాంతాల్లోను సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పారదర్శక పద్ధతిలో సేకరణ సేవలను, రవాణా సేవలను అందించే యంత్రాంగాలకు మేము సహకరిస్తాం. అంతేకాకుండా స్థిరమైన జాతీయ పట్టణ రవాణా నియమావళిని అనుసరించి నియంత్రించే యంత్రాంగానికి సహకరిస్తాం. చలనశీలత సేవలు, ప్రజా నిర్వహణ, వ్యక్తిగత గోప్యతను రక్షించడానికి, పరస్పర బాధ్యతలను నిర్వచించే డేటా నిర్వహణతో సహా స్థానిక ప్రభుత్వాలకు రవాణా, చలనశీలత సేవల విషయంలో స్పష్టమైన, పారదర్శకమైన జవాబుదారీ వ్యవస్థ ఉండేలా ఒప్పందాలను కుదుర్చుకుని సంబంధాలు మెరుగుపరచేందుకు మేము మద్దతు ఇస్తాము.

117. పట్టణ, ప్రాదేశిక ప్రాంతాల్లో రవాణా, ప్రణాళికా శాఖల మధ్య మంచి సహకారం, సమన్వయం ఉండేటట్లు చూస్తాం. ఈ విషయంలో విధివిధానాలు, నియమావళి గురించి రెండు శాఖల మధ్య పరస్పర అవగాహనకు కృషిచేస్తాం. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ప్రజా రవాణా, సరకుల రవాణా ప్రణాళికలు సమర్థవంతంగా అమలు అయ్యేలా సహకరిస్తాం. దానికవసరమైన నైపుణ్యాన్ని, శిక్షణని, పరిజ్ఞానాన్నీ అందించి వాటిని అమలుపరచేందుకు మద్దతునిస్తాం.

118. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ఆర్థిక పరికరాలను అభివృద్ధి చేసేందుకు, వాటి విస్తరణకు ప్రోత్సహిస్తాం. తద్వారా రవాణాకు సంబంధించిన మౌలిక సదుపాయాలను అంటే మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను, సమీకృత రవాణా వ్యవస్థలను, వాయు, రైలు మార్గాల ద్వారా సురక్షితమైన, నమ్మకమైన రవాణా సౌకర్యాలను కల్పించటంలో మద్దతునిస్తాం. అంతేకాకుండా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన పద్ధతులను వినియోగించుకుంటూ రవాణా సౌకర్యాలను కల్పించే చర్యల ద్వారా నగరాల్లోనూ, పట్టణాల్లోనూ ఏర్పడే రద్దీని, కాలుష్యాన్నీ తగ్గించేందుకు కృషి చేస్తాం. ప్రజల ఆరోగ్యాన్నీ, జీవన శైలినీ మార్చేందుకు ఈ చర్య దోహదపడుతుంది.


Toluca, Mexico

119. పట్టణ ప్రాంతాల్లో సురక్షితమైన జలవనరులు, పారిశుధ్యం, పరిశుభ్రత, మురుగునీటి విడుదల, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి విషయాల్లో పెట్టుబడులు పెట్టేవారిని సాదరంగా ఆహ్వానించి వారికి మద్దతునిస్తాం. తద్వారా ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాం. అనుకోని పరిస్థితుల్లో జల సంబంధమైన విపత్తులేర్పడినప్పుడు భద్రతా చర్యలు తీసుకోవటంలోనూ, అటువంటి సందర్భాల్లో తాగునీటి సరఫరాకు ప్రాధాన్యతనిస్తాం. ముఖ్యంగా మహిళలకు, బాలికలకు, ఆపదల్లో చిక్కుకున్న వారిని ఆదుకునేందుకు కృషిచేస్తాం. సమీకృత పట్టణ ప్రాదేశికాభివృద్ధి పథకాలు, వాటిని అమలుచేసేందుకు ప్రజల భాగస్వామ్యాన్నీ, మౌలిక సదుపాయాల కల్పనకు, విశేషించి సందర్భాన్ని బట్టి సాంస్కృతికంగా సున్నితమైన అంశాలుంటే వాటిని పరిష్కరించేందుకు మా మద్దతు ఉంటుంది. అదే విధంగా, గృహ వసతికి, రవాణాకు, వనరులు లభ్యమయ్యేలా చూస్తాం.

120. ప్రజల మధ్య అసమానతలు తొలగించి, అందరికీ సురక్షితమైన మంచినీరు చౌకగా లభ్యమయ్యేలా చేసేందుకు మా కృషి ఉంటుంది. అంతేకాకుండా, పారిశుధ్యం విషయంలోనూ ఎంతో కృషి అవసరమవుతుంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో వీటికి సంబంధించిన చర్యలు, నిర్వహణ, సేవలు మేము చేపడతాం. అదే లక్ష్యంతో నీటి నిర్వహణా పద్ధతులను అమలుచేస్తాం.

121. ఇంధనసామర్థ్యాన్నీ, పునరుత్పాదకశక్తిని నిరంతరం ప్రోత్సహించటం ద్వారా సరసమైన ధరలకు విశ్వసనీయమైన, ఆధునికమైన శక్తి సేవలను సర్వజనులకు అందించటం, వాటిని ప్రజా భవనాలు, మౌలిక సౌకర్యాలలో లభించేలా చేయడానికి ఉప విభాగాలకు, స్థానిక ప్రయత్నాలకు మా మద్దతు ఉంటుంది. అలాగే ప్రత్యక్ష నియంత్రణ ప్రయోజనాన్ని పొందడంలో నివాస, వాణిజ్య పారిశ్రామిక భవనాలు, పరిశ్రమలు, రవాణా, వ్యర్థాల విడుదల పారిశుధ్యం వంటి వినియోగ రంగాల్లో మౌలిక సదుపాయాల స్థానిక ప్రభుత్వాలు చర్యలు చేపట్టేందుకు, ఇంధన సామర్థ్య లక్ష్యాలను సాధించడానికి తగిన పనితీరుతో ప్రమాణాలు నెలకొల్పడం, పునరుత్పాదక లక్ష్యాలు, ఇంధన సామర్థ్యాన్ని లెక్కకట్టడం, ఇప్పటికే ఉన్న భవనాల యొక్క రెట్రోఫిట్టింగ్ మరియు ఇంధన పబ్లిక్ పాలసీల పునరుద్ధరణను

కూడా మేము ప్రోత్సహిస్తున్నాము. మేము స్మార్ట్-గ్రిడ్, జిల్లా శక్తి వ్యవస్థలకు సాముదాయ ఇంధన పథకాలకు ప్రాధాన్యతనిస్తాము. పునరుత్పాదక ఇంధన శక్తి సామర్థ్యాల మధ్య సమన్వయాలను మెరుగుపరుస్తాము.

122. సార్వజనీన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించే విధానాల్లో భాగంగా వ్యర్థాలను తొలగించే వికేంద్రీకరణ చర్యలను సమర్థిస్తాం. వ్యర్థాలను ఉత్పత్తి చేసే వారిని బాధ్యుల్ని చేస్తూ పథకాలు రూపొందించి, పట్టణాల్లో వాటి నిర్వహణను చేపట్టి విషపూరిత వ్యర్థాల ప్రభావాన్ని ప్రచారం చేసి, రీసైక్లింగ్‌కు ప్రోత్సహిస్తాం, తద్వారా ఆర్థిక వనరులను పెంచుకుంటూ సామాజికాభివృద్ధికి పాటుపడతాం.

123. ఆకలి, పోషకాహార లోపం లేకుండా చేయడం కోసం పట్టణ ప్రాదేశిక ప్రణాళికలో పట్టణ పేద ప్రజలకు ఆహార భద్రత, పౌష్టికాహార సరఫరాలను వాటి మధ్య అవసరమైన సమన్వయాన్ని చేర్చుతాం. ఆహార వృథాను లేకుండా చేయటం, నష్టాలను తగ్గించటం, పునర్వినియోగం కోసం సరసమైన ధరల్లో వినియోగదారులకు ఆహారాన్ని ఉత్పత్తి చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం మరియు మార్కెటింగ్ చేయడం కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని స్థిరమైన ఆహార భద్రత, వ్యవసాయ విధానాల సమన్వయాన్ని మేము ప్రోత్సహిస్తాము. ఆహార వ్యర్థాలు, శక్తి, నీరు, ఆరోగ్యం, రవాణా, వ్యర్థ నిర్వహణా విధానాలతో ఆహార విధానాల సమన్వయాన్ని ప్రోత్సహిస్తాం. ఇది విత్తనాల జన్యు వైవిధ్యాన్ని కాపాడుతుంది. హానికర రసాయనాల వాడకాన్ని తగ్గిస్తుంది. పట్టణ ప్రాంతాల్లోని ఇతర విధానాలను అమలుచేయటం, సామర్థ్యాలను పెంచుకోవడం, వ్యర్థాలను నాశనం చేయటం వంటి అంశాల్లో మా మద్దతు ఉంటుంది.

124. పట్టణ ప్రణాళికలు, వ్యూహాల్లో భాగంగా సంస్కృతిని ఒక ప్రధాన అంగంగా మేము స్వీకరిస్తాం. బృహత్తర ప్రణాళికల్లో కూడా వీటిని చేర్చి మార్గదర్శక సూత్రాల రూపకల్పనను చేపడతాం. నిర్మాణ నియమావళి, తీర ప్రాంతాల నిర్వహణా విధానాలను, వ్యూహాత్మక అభివృద్ధి విధానాలను చేపట్టి

కనపడీ కనపడని సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవడానికి కృషిచేస్తాం. పట్టణాభివృద్ధి యొక్క సంభావ్య నిరోధక ప్రభావం లేకుండా వాటికి రక్షిస్తాం.

125. స్థిరమైన పట్టణ అభివృద్ధికి సాంస్కృతిక వారసత్వ పరపతికి మద్దతునివ్వడం, భాగస్వామ్యాన్ని నెలకొల్పడం, బాధ్యతలను ప్రోత్సహించడంలో దాని పాత్రను మేము గుర్తించాము. గౌరవనీయమైన సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్దరించటం ద్వారా, అనుసరించటం ద్వారా, వెలకట్టలేని సృష్టి నిర్మాణాన్ని, స్మారక చిహ్నాలను కాపాడుకునేందుకు మద్దతునిస్తాం. తద్వారా వాటి స్థిరమైన ఉపయోగాలను మేము ప్రోత్సహిస్తాము. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్నీ, టెక్నిక్స్‌నీ ఉపయోగిస్తూ సాంప్రదాయిక వ్యక్తీకరణల్నీ, భాషల్నీ రక్షించుకునేందుకు సహకరిస్తాం. ప్రత్యక్షమైన, అస్పష్టమైన సాంస్కృతిక వారసత్వమూ, వాటికి సంబంధించి అవగాహన పెంపొందించడంలో, ప్రచారం చేయడంలో మేము ఆయా దేశాల ప్రజలను, స్థానికులనూ భాగస్వాముల్ని చేస్తాం.

## అమలుపరచే విధానాలు

126. నూతన పట్టణీకరణ అజెండా అమలు విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణ ఇవన్నీ పరస్పరం అంగీకరించిన నిబంధనలపై విస్తృతమైన జ్ఞాన పరిజ్ఞానాన్నీ, సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం, ఆర్థిక వనరులను సమీకరించడం, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల నిబద్ధత, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ, స్వదేశ, స్థానిక స్థాయిలలో అందుబాటులో ఉన్న సాంప్రదాయకమైన, వినూత్న వనరులపై అలాగే అన్ని స్థాయిలలో ప్రభుత్వాల మధ్య విస్తరించిన అంతర్జాతీయ సహకారం, భాగస్వామ్యం, సమానత్వం, వివక్ష, జవాబుదారీతనం, ముఖ్యంగా మానవ హక్కులు, సంఘీభావం పైనా ఆధారపడి ఉంది. ప్రత్యేకంగా పేదల కోసం అత్యంత హాని కలిగిన వారి కోసం, వ్యక్తిగత రంగం, పౌర సమాజం, ఐక్యరాజ్య సమితి వ్యవస్థ కోసం ఈ నూతన పట్టణీకరణ అజెండా అమలు అవసరం.

127. స్థిరమైన పట్టణాభివృద్ధి నిమిత్తం, 2030 అజెండాను, అడిస్ అబాబా యాక్షన్ అజెండాను అమలు చేసేందుకు మేము నిబద్ధులమై ఉన్నాము.

128. సభ్య రాష్ట్రాల, స్థానిక సంస్థల, ప్రధాన సమూహాలు మరియు ఇతర సంబంధిత భాగస్వాముల సన్నిహిత సహకారంతో అలాగే నిపుణుల సమీకరణ ద్వారా నూతన పట్టణీకరణ అజెండా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పట్టణ పరిమాణాన్ని అమలు చేయటానికి నిరూపణ-ఆధారిత మరియు ఆచరణీయ మార్గదర్శక కల్పనకు యుఎన్-సహజావరణ, ఇతర ఐక్య రాజ్య సమితి కార్యక్రమాలు, సంస్థలు, ఇతర సంబంధిత భాగస్వాములను ప్రోత్సహిద్దాం. మేము సహజావరణ సమావేశ III వారసత్వం, ప్రాంతీయ మరియు నేపథ్య సమావేశాలతో సహా దాని సన్నాహక ప్రక్రియ నుండి నేర్చుకున్న పాఠాలపై ఆధారపడి నిర్మిస్తాం. ఈ సందర్భంగా, ఇతర విషయాలలో ప్రపంచ పట్టణీకరణ ప్రచారం, సహజావరణ III కోసం భాగస్వాములకు చెందిన సాధారణ అసెంబ్లీ మరియు గ్లోబల్ ల్యాండ్ టూల్ నెట్వర్క్‌ల విలువైన సేవలను మేము గుర్తించాం.

129. రూపకల్పన, ప్రణాళిక, సుస్థిర పట్టణాభివృద్ధిని నిర్వహించటంలో జాతీయ, ఉపజాతీయ, స్థానిక ప్రభుత్వాలకు ఉపకరణాలను, సమర్థతా అభివృద్ధిని అందించడానికి, నియమిత విజ్ఞాన అభివృద్ధికి తన పనిని కొనసాగించాలని యుఎన్-సహజావరణాన్ని మనం కోరుతున్నాం.

130. సముచితమైనవిగా ఉన్న ప్రబలమైన పట్టణ విధానాలు, వ్యూహాల ద్వారా మార్గదర్శకం చేయబడిన సుస్థిర పట్టణాభివృద్ధిని మేము గుర్తించాం. అది అన్ని స్థాయిలలో సమగ్ర ఆర్థిక సహాయం ఉండే విధానాల నుండి లబ్ది పొందవచ్చు. సహేతుక విధాన వ్యవస్థలు, ఖజానా వికేంద్రీకరణ ప్రక్రియలు లభ్యంగా ఉన్న చోట అన్ని ఆర్థిక మార్గాల అమలు జరిగేలా, అన్ని స్థాయిలలో తగిన సమర్థతలు అభివృద్ధిపరచేలా చూడవలసిన ప్రాముఖ్యతను మేము గుర్తించాం.

131. ప్రతీ దేశం తన స్వంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికోసం ప్రాథమిక బాధ్యతను కలిగి ఉందని గుర్తిస్తూ, సుస్థిర పట్టణాభివృద్ధిని సాధించటానికి

అవసరమైన నిర్దిష్ట సాధనాలు, యంత్రాంగాలను అవలంబించటం ద్వారా ప్రభుత్వంలోని అన్ని స్థాయిలలో ఆర్థిక నిర్వహణా సమర్ధతలను పెంపొందించే, ఆర్థిక పట్టణీకరణకు సందర్భోచిత సున్నిత విధానాలకు మేము మద్దతు ఇస్తాం.

132. అదనపు మూలాలకు బహిరంగ సౌలభ్యత మరియు పట్టణాభివృద్ధి కోసం ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచటానికి వీలుగా పట్టణీకరణ లాభాలను గ్రహించటం అలాగే ఉత్ప్రేరణ ప్రభావాలు ఇంకా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడుల గరిష్ఠ ప్రభావం ద్వారా జనింపచేసిన రాబడులు మరియు అంతర్జాతీయ వనరులను మేము సమీకరిస్తాం, అది దేశాలకూ అవసరం అని గుర్తిస్తూ, ప్రభుత్వ విధానాలు, జాతీయ యాజమాన్య సిద్ధాంతం ద్వారా నియంత్రించబడుతున్న దేశీయ వనరుల సమర్ధ ఉపయోగం, సమీకరణలు నూతన పట్టణీకరణ అజెండా అమలుతో సహా సుస్థిర పట్టణాభివృద్ధిని అనుసరించాలనే మన అనుసరణీయతకు కేంద్రకంగా ఉంటాయి.

133. అభివృద్ధి ప్రయత్నాలలో ఆవశ్యక మూలకాలుగా ఉన్న ప్రైవేట్ వ్యాపార కార్యకలాపాలు, పెట్టుబడి, వినూత్నతలు వృద్ధి, ఉద్యోగ కల్పనతో కలుపుకుని ఉత్పాదకతయొక్క ప్రధాన వాహకాలని, ఒక సుస్థిర అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రైవేటు పెట్టుబడి ముఖ్యంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను గుర్తిస్తూ పట్టణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి సవాళ్ళను పరిష్కరించటానికి వ్యాపారాలు తమ సృజనాత్మకత, వినూత్నతను వర్తింపచేయాలని వాటికి మేము పిలుపునిచ్చాం.

134. ఉపజాతీయ మరియు స్థానిక ప్రభుత్వాలు తమ సంభావ్య రాబడి మూలాన్ని నమోదు చేసుకోవడానికి మరియు విస్తరించడానికి తగిన విధానాలు మరియు సామర్థ్యాలకు మేము మద్దతు ఇస్తాము. సంభావ్య రాబడి మూలాలు అంటే వైకల్యాలు గల వ్యక్తులు, దేశీయ వ్యక్తులు మరియు స్థానిక సముదాయాలు మరియు పేద కుటుంబాలలోని మహిళలు, బాలికలు, పిల్లలు మరియు యువత, వృద్ధులు ప్రభావితం కాకుండా చూస్తూనే, జాతీయ విధానాలకు అనుగుణంగా బహుళార్ధసాధక సంపద విస్తృతి, స్థానిక పన్నులు, రుసుములు మరియు సేవా ఛార్జీలు అని అర్థం.



Tel Aviv, Israel - Boris-B ©

135. జాతీయ సంస్థలు, స్థానిక ప్రభుత్వాల అవసరాలు, ప్రాధాన్యతలు, విధులు, ఆదేశకాలు, సమర్థత-ఆధారిత ప్రోత్సాహకాలు, సముచితమైన ప్రకారం, తగినట్లుగా, సమయానుసారం, ఊహించదగిన వనరులను వారికి అందించటానికి, రాబడి పెంచుకోవటానికి, ఖర్చులను నిర్వహించటానికి వారికి జాతీయ ప్రభుత్వాల నుండి ఆర్థిక బదిలీల కోసం బలమైన, పారదర్శక వ్యవస్థలను మేము ప్రోత్సహిస్తాం.

136. ఎట్టణ కేంద్రాల లోపల మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య అలాగే సమగ్ర మరియు సంతులిత ప్రాంతీయాభివృద్ధిని ప్రోత్సహించటానికి దేశాంతర్భాగాల వ్యాప్తంగా అసమానతలను తగ్గించటానికి ఆర్థిక వనరుల నిలువు, అడ్డం మోడళ్ళ అభివృద్ధికి మేము సహాయపడతాం. ఈ విషయంలో, ఖర్చుపెట్టడంపై డేటా పారదర్శకతను మెరుగుపరచవలసిన మరియు సమానత, ప్రాదేశిక అనుసంధానత దిశగా ప్రగతిని మదింపు చేయటానికి ఒక సాధనంగా వనరుల కేటాయింపు ప్రాముఖ్యతను మేము నొక్కి చెపుతాం.

137. పట్టణాభివృద్ధి ప్రక్రియలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మరియు ప్రభుత్వ పెట్టుబడుల ఫలితంగా జనించిన స్థల, సంపత్తి విలువలలో పెరుగుదల పంచుకునే మరియు సంగ్రహించుకునే అత్యుత్తమ ఆచరణలను మేము ప్రోత్సహిస్తాం. కేవలం ప్రైవేట్ సంగ్రహం అలాగే భూమి మరియు స్థిరాస్తి ఊహాగానాలను నివారించటానికి, లాభాల-సంబంధిత ఖజానా విధానాలు లాంటి కొలమానాలను సముచితమైనట్లుగా అమలులోకి తీసుకువస్తాం. ఖజానా వ్యవస్థలు మరియు పట్టణ ప్రణాళిక అలాగే భూమి మార్కెట్ నియంత్రణలతో సహా పట్టణ నిర్వహణ సాధనాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేస్తాం. భూమి-ఆధారిత వ్యాపారాన్ని ఉత్పత్తి చేసే ప్రయత్నాలు నిలకడలేని భూమి వాడకం మరియు వినియోగం వలన కాకుండా చూడటానికి మేము కృషి చేస్తాం.

138. జాతీయ విధానాలకు అనుగుణంగా సమగ్రత, జవాబుదారీతనం, మరియు ప్రభుత్వ సంపత్తి మరియు భూములకు ప్రాప్యత మరియు సమర్థ నిర్వహణలను ప్రోత్సహించడానికి బహిరంగ మరియు స్వేచ్ఛా టెండర్ ప్రక్రియలు, సమీకరణ

యంత్రాంగాలు మరియు విశ్వసనీయ బడ్జెట్ అమలుకు మద్దతుగా, సముచితమైనట్లుగా, శాసనాత్మక నియంత్రణ మరియు ప్రభుత్వ ఔత్సాహికతపై ఆధారపడి స్థానిక పెట్టుబడి మరియు ప్రాజెక్టుల ఆవశ్యకత మరియు ప్రభావాలను మదింపు చేయటానికి పారదర్శక మరియు బాధ్యతాయుత వ్యయ నియంత్రణ సాధనాల అమలుకు ప్రాంతీయ సంస్థలు మరియు స్థానిక ప్రభుత్వాలు చేస్తున్న కృషికి మేము సహాయపడతాం.

139. సముచితమైనప్పుడు స్థానిక విశ్వసనీయత అలాగే విస్తరించిన సుస్థిర మునిసిపల్ రుణ మార్కెట్ల ద్వారా తగిన రాబడులు మరియు సమర్ధతల మద్దతు గల సుస్థిర రుణ నిర్వహణ ప్రాతిపదికన సుస్థిర జాతీయ మరియు మునిసిపల్ శాఖల అప్పుల కోసం పటిష్టమైన న్యాయ మరియు నియంత్రణా ముసాయిదాలకు మేము మద్దతు ఇస్తాం. పట్టణ ఫైనాన్సింగ్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్, జాతీయ మరియు అంతర్జాతీయ ఫైనాన్సింగ్‌ను ఉత్ప్రేరపరచగల సమూహ ఆర్థిక యంత్రాంగాలతో సహా ప్రాంతీయ, జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక అభివృద్ధి నిధులు లేదా అభివృద్ధి బ్యాంకుల్లాంటి సముచిత ఆర్థిక మధ్యవర్తి సంస్థల ఏర్పాటును మేము పరిశీలిస్తాం. రిస్క్ బదిలీ యంత్రాంగాలకు ప్రాప్యతతో సహా మూలధన నష్టాన్ని తగ్గించడానికి, స్థిరమైన పట్టణాభివృద్ధి మరియు పునరుద్ధరణ-నిర్మాణాత్మక ప్రయత్నాలలో ప్రైవేట్ రంగం మరియు కుటుంబాలు పాల్గొనడానికి ద్రవ్య రిస్కును నిర్వహిస్తూనే, బహుళ ప్రయోజన పెట్టుబడి హామీ సంస్థ వంటి నష్ట పరిహార విధానాలను ప్రోత్సహించడానికి మేము కృషి చేస్తాము.

140. సముచిత మరియు భరించదగిన హౌసింగ్ ఫైనాన్స్ ఉత్పత్తుల అభివృద్ధికి మేము మద్దతు ఇస్తాం. ఇంకా సరసమైన, పెరుగుతున్న అన్ని రకాల గృహాలలో పెట్టుబడి పెట్టడానికి విభిన్న పరిధికి చెందిన బహుపాక్షిక ఆర్థిక సంస్థలు, సహకార సంస్థలు, ప్రైవేట్ రంగ రుణదాతలు, పెట్టుబడిదార్లు, సహకార సంస్థలు, వడ్డీ వ్యాపారులు, మైక్రోఫైనాన్స్ బ్యాంకుల ఔత్సాహికతను ప్రోత్సహిస్తాం.

141. పాల్గొన్నవారు, ప్రమేయాలు అలాగే జవాబుదారీతనాల మధ్య సహకారం నెలకొని ఉండేలా చూడటానికి ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ రంగం నుండి

లభించిన సేవలకు ప్రభుత్వ మంజూరీల నుండి వివిధ నిధి మూలాల ప్రాతిపదికన జాతీయ స్థాయిలో పట్టణ మరియు ప్రాంతీయ రవాణా మౌలిక సదుపాయాలు మరియు సేవా నిధులను ఏర్పాటు చేయటాన్ని కూడా మేము పరిశీలిస్తాము.

142. నూతన పట్టణ ఎజెండా అమలు ప్రత్యేకించి అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులకు వినూత్న ఆర్థిక యంత్రాంగాలతో సహా ఆర్థిక సహాయాన్ని అందించటానికి అంతర్జాతీయ బహుపాక్షిక ఆర్థిక సంస్థలు, ప్రాంతీయ అభివృద్ధి బ్యాంకులు, అభివృద్ధి ఆర్థిక సంస్థలు, సహకార సంస్థలను మేము ఆహ్వానిస్తున్నాం.

143. అంగీకరించిన విధానాల ముసాయిదా లోపల ప్రాంతీయ మరియు స్థానిక ప్రభుత్వాల కోసం చర్యలు మరియు వాతావరణ మార్పు అనుసరణ, నిర్మూలనా ప్రణాళికలు, విధానాలు, కార్యక్రమాల కోసం భద్రమైన వనరులకు హరిత వాతావరణ నిధి (గ్రీన్ క్లైమేట్ ఫండ్), ప్రపంచ వాతావరణ సౌకర్యం (గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ), అనుసరణ నిధి (అడాప్టేషన్ ఫండ్), వాతావరణ పెట్టుబడి నిధులతో సహా విభిన్న బహుపాక్షిక నిధుల ప్రాప్యతకు మేము మద్దతు ఇస్తాం. ప్రభుత్వానికి చెందిన అన్ని స్థాయిలలో ఖజానా మరియు రుణ సుస్థిరత ఉండేలా చూడటానికి అందుబాటులో ఉన్న ఏదైనా జాతీయ ముసాయిదాతో సుస్థిరంగా ఉండే ఉత్ప్రేరక ఆర్థిక సాధనాల గుర్తింపుకు తగిన యంత్రాంగాలను సృష్టించటానికి మరియు వాతావరణ ఆర్థిక మౌలిక పరిష్కారాలను అభివృద్ధి చేయటానికి సముచితమైనట్లుగా ప్రాంతీయ మరియు స్థానిక ఆర్థిక సంస్థలతో మేము కలిసిపనిచేస్తాం.

144. తమ నివాస మరియు ఆర్థికావసరాల భద్రతకు పట్టణ, మహానగర మౌలిక సదుపాయాలు, భవనాలు, ఇతర పట్టణ ఆస్తులలో పెట్టుబడులకు, అలాగే స్థానిక జనాభా కోసం బీమా, పునఃబీమా సంస్థలు, ఇతర సంబంధిత సంస్థలతో సహకారంతో సహా నగరాలు మరియు మానవ నివాసాలలో వాతావరణ, విపత్తు ప్రమాదాలకు మేము అనువైన పరిష్కారాలను మేము అన్వేషిస్తున్నాం, అభివృద్ధి చేస్తున్నాం.

145. సుస్థిర పట్టణ మరియు ప్రాంతీయ అభివృద్ధి కోసం సౌలభ్యంగా ఉన్న అన్ని మూలాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల నుండి అదనపు వనరుల సమీకరణ ఉత్ప్రేరణకు అధికారిక అభివృద్ధి సహాయం, ఇతరత్రా వాటితో సహా అంతర్జాతీయ ప్రభుత్వ విత్త వాడకానికి మేము మద్దతు ఇస్తాం. దేశీయంగా, ప్రత్యేకించి పరిమిత దేశీయ వనరులు గల నిరుపేద, అత్యంత దుర్బల దేశాలలోప్రభుత్వ వనరులను సమీకరించటానికి దేశాల ప్రయత్నాలను పూరకంగా ఉండటంలో ఇంటర్నేషనల్ పబ్లిక్ ఫైనాన్స్ ఒక ముఖ్య పాత్ర నిర్వహిస్తున్నదన్న వాస్తవానికి గుర్తింపుగా సంభావ్య పెట్టుబడిదార్ల కోసం రిస్కుల తొలగింపుతో సహా ఇందులో చేరి ఉండవచ్చు.

146. సుస్థిర పట్టణాభివృద్ధి, అభివృద్ధిపరచే సమర్థతలు మరియు తగిన పాత్రధారులందరిచే మరియు అన్ని స్థాయిల వద్ద పట్టణ పరిష్కారాలు మరియు పరస్పర అభ్యాసాల వృద్ధి మార్పిడులకు దోహదం చేయటానికి, సముచితమైనట్లుగా, ఉత్తర-దక్షిణ, దక్షిణ-దక్షిణ మరియు త్రికోణ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ సహకారాలు అలాగే ప్రాంతీయ, వికేంద్రీకృత, నగరాల మధ్య సహకారం కోసం అవకాశాలను మేము విస్తరిస్తాం.

147. పరిపాలనలోని అన్ని స్థాయిల వద్ద బహుళ భాగస్వాములు మరియు సంస్థల సమర్థతను ఉద్దేశించే బహుముఖ విధానంగా సమర్థతాభివృద్ధిని మేము ప్రోత్సహిస్తాం మరియు సుస్థిర పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాలను రూపొందించి, అమలు చేసి, పెంచి, నిర్వహించి, పర్యవేక్షించి, మూల్యీకరించటానికి స్వతంత్ర, సమాజానికి మరియు సంస్థాగత సమర్థతలను ఏకీకరిస్తాం.

148. పట్టణ మరియు ప్రాదేశిక అభివృద్ధి గురించి నిర్ణయాలు చేయటంలో స్థానిక ప్రభుత్వ సంస్థలతో సహా జాతీయ, ప్రాంతీయ, స్థానిక ప్రభుత్వాలు సమర్థవంతంగా పాల్గొనగలిగేలా చేయటానికి, సంస్థాగత, వ్యవస్థాగత పరిపాలనా ప్రక్రియలను రూపొందించటంలో మహిళలు, బాలికలు, పిల్లలు, యువత, వృద్ధులు మరియు వైకల్యం గల వ్యక్తులు, దేశీయ వ్యక్తులు, స్థానిక సముదాయాలు మరియు దుర్బల పరిస్థితులలో ఉన్న వారితోనూ అలాగే పౌర సమాజం, విద్యా సంస్థలు,

పరిశోధనా సంస్థలతోనూ పనిచేయగలిగేలా చేయటానికి వారిని బలోపేతం చేయటాన్ని మేము ప్రోత్సహిస్తాం.

149. స్థానిక ప్రభుత్వ సంఘాలను ప్రమోటర్లుగా మరియు సమర్థతాభివృద్ధి ప్రదాతలుగా గుర్తిస్తూ, బలోపేతం చేస్తూ, సమర్థతాభివృద్ధి కార్యక్రమాలను పంపిణీ చేయటానికి పౌర సమాజం, ప్రైవేట్ రంగం, వృత్తి నిపుణులు, విద్యా సంస్థలు మరియు పరిశోధనా సంస్థలు మరియు వారి ప్రస్తుత నెట్వర్కులతో పాటు ప్రాంతీయ మరియు స్థానిక ప్రభుత్వాలతో వారి సహకారం, పట్టణ విధానాలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతలపై జాతీయ సంప్రదింపులలో వారి నిమగ్నతలు రెండిటినీ, సముచితమైనట్లుగా మేము మద్దతు ఇస్తాం. ఇది ప్రాక్టిషనర్ల నెట్వర్క్ ఏర్పాటు మరియు సైన్స్-పాలసీ సమన్వయ ఆచరణలతో సహా ప్రపంచ, ప్రాంతీయ, జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక స్థాయిలపై అంతర్-మునిసిపల్ సహకారం లాంటి సమాధ్యాయుల అభ్యాసం, విషయ వస్తువు-సంబంధిత భాగస్వామ్యాలు, సహకార చర్యలు ద్వారా చేయబడాలి.

150. సుస్థిర అభివృద్ధి కోసం 2030 అజెండా కింద ప్రారంభించిన మరియు అడ్డిస్ అబబ యాక్షన్ అజెండా కింద ఏర్పాటుచేసిన టెక్నాలజీ ఫెసిలిటేషన్ మెకానిజంకు చెందిన ప్రక్రియలతో పూర్తి పొందిక, సహకారం మరియు సమన్వయంలో సుస్థిర పట్టణాభివృద్ధికి లబ్ది చేకూరటానికి శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్నతలపై ఇనుమడింపచేసిన సహకారం విజ్ఞాన మార్పిడి అవసరం ఉందని మేము నొక్కి చెప్తాం.

151. ఫలితాల-ఆధారిత విధానాలను ప్రోత్సహించటానికి మరియు మధ్యస్థం నుండి దీర్ఘ-కాల పరిపాలన మరియు సాంకేతిక సమర్థతను నిర్మించటానికి వీలుగా పర్యావరణ సున్నితత్వం మరియు లంచగొండితన వ్యతిరేక చర్యలు, ఆమోదించే పారదర్శకం మరియు స్వతంత్ర పర్యవేక్షణ, అకౌంటింగ్, సమీకరణ, రిపోర్టింగ్, ఆడిటింగ్ మరియు పర్యవేక్షణా ప్రక్రియలు, తదితరాలతో సహా అన్ని స్థాయిల వద్ద సంస్థాగత సహకారంలో ఉన్న ఆర్థిక ప్రణాళిక మరియు నిర్వహణలో ప్రాంతీయ

మరియు స్థానిక ప్రభుత్వాలకు సహాయపడటానికి మరియు వయసు- మరియు లింగ-స్పందనాత్మక బడ్జెటింగ్ మరియు అకౌంటింగ్ ప్రక్రియలు మరియు రికార్డుల మెరుగుదల మరియు డిజిటలీకరణలకు ప్రత్యేక సావధానంతో ప్రాంతీయ మరియు జాతీయ సమర్థత మరియు అనుగుణ్యతల సమీక్షకు సమర్థతాభివృద్ధి కార్యక్రమాలను మేము ప్రోత్సహిస్తాం.

152. భూమి విలువ పెంపుదలల పరిమాణం, సంగ్రాహకం, పంపిణీలతో సహా విలువ సంగ్రహణకు చెందిన న్యాయ మరియు ఆర్థిక పునాదులపై దృష్టిసారించే విధాన నిర్మాతలు మరియు స్థానిక ప్రభుత్వాధికారుల కోసం న్యాయ భూమి-ఆధారిత రాబడి మరియు ఆర్థిక సాధనాలు, అలాగే స్థిరాస్తి మార్కెట్ పనితీరు యొక్క ఉపయోగంపై సమర్థతాభివృద్ధి కార్యక్రమాలను మేము ప్రోత్సహిస్తాం.

153. బహుళ-భాగస్వామి భాగస్వామ్యాల కోసం స్పష్టమైన, పారదర్శక విధానాలు, ఆర్థిక, పరిపాలనా ముసాయిదాలు, పద్ధతులు అలాగే ప్రణాళికా మార్గదర్శకాలను సముచితమైనట్లుగా ఏర్పరుస్తూ, పట్టణాభివృద్ధి ప్రక్రియలలో బహుళ-భాగస్వామి భాగస్వామ్యాల వ్యవస్థీకృత ఉపయోగాన్ని మేము ప్రోత్సహిస్తాం.

154. ప్రాంతీయ సంస్థలు, స్థానిక ప్రభుత్వాలు మరియు ఇతర సముచిత భాగస్వాముల మధ్య సహ-ఉత్పాదక నెట్వర్కులను ప్రోత్సహించటంతో సహా అత్యుత్తమ ఆచరణలు మరియు వినూత్న పరిష్కారాలను ప్రత్యేకంగా ఉటంకిస్తూ, నూతన పట్టణ అజెండా అమలును చేపట్టటానికి మరియు పెంపొందించటానికి ప్రణాళిక చేసే స్వచ్ఛంద సహకార చొరవలు, భాగస్వామ్యాలు, సంకీర్ణాల ప్రముఖ సేవలను మేము గుర్తించాం.

155. పట్టణ, ప్రాదేశిక అభివృద్ధి సంబంధిత నిర్ణయాలు చేయటంలో మహిళలు, బాలికలు, పిల్లలు, యువత, వృద్ధులు, వైకల్యాలు గల వ్యక్తులు, దేశీయ ప్రజలు, స్థానిక సముదాయాలు అలాగే దుర్బల పరిస్థితులలో ఉన్న వ్యక్తుల సమర్థవంతమైన ఔత్సాహికత ఉండేలా చూడటానికి మానవ హక్కులు, వివక్ష-వ్యతిరేక


Pretoria, South Africa

చర్చలు, ప్రోత్సాహం, పరిరక్షణలో నిమగ్నం కావటానికి, పరిపాలనా ప్రక్రియల రూపకల్పనకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను సాధికారకం, బలోపేతం చేయటానికి సమర్ధతాభివృద్ధి చొరవలను మేము ప్రోత్సహిస్తున్నాం.

156. మహిళలు, బాలికలు, పిల్లలు, యువత, వైకల్యాలు గల వ్యక్తులు, వృద్ధులు, దుర్బల పరిస్థితులలోని వ్యక్తులు తమ పౌర బాధ్యతను, ఔత్సాహిక పరిధిని విస్తృతం చేసేందుకు, బాధ్యతాయుత పరిపాలనను పెంచేందుకు అలాగే సమర్ధతను పెంచుకునేందుకు అభివృద్ధి చేసుకుని, వినియోగించుకోగలిగేలా చేసేందుకు వారితో సహా ప్రజలకు సమాచారాన్ని మరియు కమ్యూనికేషన్ల టెక్నాలజీలను అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా సమర్ధతాభివృద్ధి కార్యక్రమాలతో సహా జాతీయ సమాచార మరియు కమ్యూనికేషన్ల టెక్నాలజీ పాలసీలు మరియు ఇ-ప్రభుత్వ వ్యూహాలు, అలాగే పౌర-కేంద్రిత డిజిటల్ పరిపాలనా పరికరాలు, సాంకేతిక పరిజ్ఞాన వినూత్నతల అభివృద్ధిని మేము ప్రోత్సహిస్తాం. భౌమ ప్రాదేశిక సమాచార వ్యవస్థలతో సహా డిజిటల్ వేదికలు మరియు పరికరాల ఉపయోగం దీర్ఘ-కాల సమగ్ర పట్టణ మరియు ప్రాంతీయ ప్రణాళిక మరియు నమూనా, భూ పరిపాలన మరియు నిర్వహణ, మరియు పట్టణ మరియు మహానగర సేవలకు ప్రాప్యతను మెరుగుపరచటానికి ప్రోత్సహిస్తుంది.

157. జాతీయ, ప్రాంతీయ, స్థానిక నేపథ్యాలలో ఆదాయం, లింగం, వయసు, జాతి, తెగ, వలస స్థితి, వైకల్యం, భౌగోళిక ప్రదేశం మరియు ఇతర సముచిత లక్షణాల ద్వారా విభజించిన భౌగోళిక-ఆధారిత, సాముదాయికంగా-సేకరించిన, అధిక-నాణ్యత గల, సమయానుసార, విశ్వసనీయ వివరాల సేకరణ, విశ్లేషణ, ప్రమాణీకరణ మరియు ప్రచారంతో సహా సమాచారం, విజ్ఞానం మరియు నిపుణతలను పంచుకునేందుకు మరియు మార్పిడి చేసుకునేందుకు పట్టణ మరియు ప్రాదేశిక ప్రణాళిక మరియు విధాన సూత్రీకరణ మరియు వ్యవస్థీకృత యంత్రాంగాలలో సామాజిక, సాంకేతిక, డిజిటల్ మరియు ప్రకృతి-ఆధారిత వినూత్నత, పటిష్ట శాస్త్రవిజ్ఞాన-విధాన సమన్వయాలతో సహా శాస్త్రవిజ్ఞానం, పరిశోధన మరియు వినూత్నతలకు మేము మద్దతు ఇస్తున్నాం.

158. సుస్థిర పట్టణాభివృద్ధి విధానాలు మరియు వ్యూహాల అమలులో సాధించిన ప్రగతిని సమర్ధవంతంగా పర్యవేక్షించటానికి మరియు నిర్ణయాలు చేసే మరియు సముచిత సమీక్షలను తెలియపరచటానికి జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక స్థాయిల వద్ద డేటా మరియు గణాంక సమర్ధతలను మేము బలోపేతం చేస్తాము. నూతన పట్టణీకరణ అజెండా అమలు, అనుసరణీయత మరియు సమీక్షల కోసం వివరాల సేకరణ ప్రక్రియలు ప్రధానంగా అధికారిక, జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక వివరాల మూలాలు మరియు సముచితమైన ఇతర మూలాలపై ఆధారపడి ఇంకా గోప్యతా హక్కులు మరియు మానవ హక్కులు కర్తవ్యాలు, నిబద్ధతలను గౌరవించే ప్రయోజనంతో బహిరంగంగా, పారదర్శకంగా, నిలకడగా ఉండాలి. నగరాలు మరియు మానవ నివాసాలకు చెందిన ప్రపంచ వ్యక్తి-ఆధారిత నిర్వచనం దిశగా సాధించిన ప్రగతి ఈ పనికి మద్దతు ఇవ్వవచ్చు.

159. జాతీయ, ప్రాంతీయ, స్థానిక నేపథ్యాలలో ఆదాయం, లింగం, వయసు, జాతి, తెగ, వలస స్థితి, వైకల్యం, భౌగోళిక ప్రదేశం మరియు ఇతర సముచిత లక్షణాల ద్వారా విభజించిన జనాభా లెక్కలు, కుటుంబ సర్వేలు, జనాభా రిజిష్టర్లు, సాముదాయిక-ఆధారిత పర్యవేక్షణా ప్రక్రియలు మరియు ఇతర సముచిత మూలాలతో సహా ప్రాపంచికంగా పోల్చదగిన అలాగే స్థానికంగా జనింపచేసిన వివరాలు రెండిటినీ ఉపయోగిస్తూ వివరాల సేకరణ, మ్యాపింగ్, విశ్లేషణ, ప్రచారంలో మరియు పంచుకున్న విజ్ఞాన వేదికపై నిర్మించిన, నిరూపణ-ఆధారిత పరిపాలనను ప్రోత్సహించటంలో జాతీయ, ప్రాంతీయ, స్థానిక ప్రభుత్వాల పాత్ర, ఇనుమడించిన సమర్ధతకు మేము మద్దతు ఇస్తాం.

160. సమాచార మరియు సమాచార సాంకేతికపరిజ్ఞానాలు మరియు భౌమ ప్రాదేశిక సమాచార నిర్వహణ సహాయం గల విధానాలు, ఇ-గవర్నెన్స్ ద్వారా ప్రభావవంతమైన పట్టణ ప్రణాళిక, నిర్వహణ, సమర్ధత, మరియు పారదర్శకతను పెంపొందించటానికి నాన్-స్టేట్ యాక్టర్స్ మరియు ప్రజలతో సహా జాతీయ, ప్రాంతీయ, స్థానిక ప్రభుత్వాలు, సముచిత భాగస్వాముల మధ్య విజ్ఞానం బదిలీ చేసుకోవటానికి, పంచుకోవటానికి సౌలభ్యంగా ఉన్న సాంకేతికపరిజ్ఞాన మరియు సామాజిక సాధనాలను ఉపయోగిస్తూ



Quito, Ecuador - Ecuadorpostales ©

బహిరంగ, వినియోగదారు-మిత్రత మరియు భాగస్వామ్య డేటా వేదికలను మేము సృష్టిస్తాం, ప్రోత్సహిస్తాం మరియు పెంపొందిస్తాం.

## అనుసరణీయత మరియు సమీక్ష

161. నూతన పట్టణీకరణ అజెండాను నిర్దిష్ట కాలవ్యవధిలో సమీక్షిస్తాము. అమలు ఎలా జరుగుతున్నదీ పరిశీలిస్తాము. అమలు ప్రగతిని, ప్రభావాన్ని అంచనా వేస్తూ, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయాన్ని సాధిస్తూ, ప్రభావవంతంగా, కాలానుగుణంగా అమలుచేస్తూ జవాబుదారీతనాన్ని పౌరులకు పారదర్శకంగా వివరిస్తాము.

162. ఈ నూతన పట్టణీకరణ అజెండా స్వచ్ఛందంగాను, దేశీయంగాను, బహిరంగంగాను బహుళ స్థాయిలోను భాగస్వామ్యం ఉండేలా అమలుకావాలని కాంక్షిస్తున్నాము. అదే విధంగా సమీక్ష ఉండాలని ప్రోత్సహిస్తున్నాము. ఈ ప్రక్రియ జాతీయ, ఉపజాతీయ, స్థానిక పాలనా వ్యవస్థల అవసరాలమేరకు ఉండాలి. ఐక్య రాజ్య సమితి వ్యవస్థ ప్రాంతీయ, క్షేత్రీయ స్థాయి సంస్థలు, ప్రధాన సమూహాలు, సంబంధిత వాటాదారుల ద్వారా భర్తీ చేయబడుతుంది. కనుక పరస్పర అవగాహన కల్పించటం, బలోపేతం చేయటం వంటివి నిరంతరమూ ఉండాలి. సంబంధిత వాటాదారుల మధ్య పరిష్కారాల పరస్పర అవగాహనను ప్రోత్సహిస్తున్నాము.

163. నూతన పట్టణీకరణ అజెండా అమలులో, సమీక్షలో కీలక భాగస్వాములైనందువల్ల అన్ని స్థాయిలలోని ప్రాంతీయ ప్రభుత్వాల శాఖలను మేము గౌరవిస్తున్నాము. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ పాలనా వ్యవస్థలు సంయుక్తంగా అభివృద్ధి చెయ్యాలన్నది మా ఆకాంక్ష. ఈ సందర్భంలో ఆయా యంత్రాంగాలను, సంఘాలను, తగిన వేదికలపై అమలును అభివృద్ధి చెయ్యాలి. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి వారి శక్తి సామర్థ్యాలను పరిశీలించి వినియోగించుకుంటామని భరోసా ఇస్తున్నాము.

164. ఈ నూతన పట్టణీకరణ అజెండా అమలయ్యేటప్పుడు, సమీక్ష జరిగేటప్పుడు 2030 అజెండాకు తప్పనిసరిగా అనుసంధానం కావాలని తద్వారా సమన్వయమూ, సహకారమూ సాధించాలని నొక్కి వక్కాణిస్తున్నాము.

165. పట్టణీకరణకు, మానవ స్థిరీకరణకు, ఐక్య రాజ్య సమితి ఆవాస కల్పనా సంస్థ తన పరిధి మేరకు ఎంతో భూమిక నిర్వహిస్తుందనీ, తన అనుభవాన్నంతటినీ వినియోగిస్తుందని ధృవీకరిస్తున్నాము. విపత్తు నివారణకు, ప్రమాదాల తగ్గుదలకు, శీతోష్ణస్థితి మార్పులకు అనుసంధానమేర్పరచి ఈ పట్టణీకరణ ప్రక్రియను విజయవంతంగా అమలుచేస్తుందని ఖచ్చితంగా చెబుతున్నాను.

166. ఈ నూతన పట్టణీకరణ అజెండా అమలుపై వివిధ దేశాల నుంచి, సంబంధిత ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి వచ్చే నివేదికలను ఆధారంగా చేసుకుని ఐక్యరాజ్య సమితి సాధారణ సభను ప్రతీ నాలుగేళ్ళకోసారి సమావేశపరచాలని సమితి ప్రధాన కార్యదర్శిని కోరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మొట్టమొదటి నివేదిక అసెంబ్లీ 72వ సభ ముందుకు వస్తుంది.

167. ఈ నివేదిక నూతన పట్టణీకరణ అజెండా అమలుపట్ల గుణాత్మకమైన, వివరణాత్మకమైన విశ్లేషణ జరిపి అంతర్జాతీయ స్థాయిలో అంగీకరించబడిన లక్ష్యాల దిశగా ఎంత పురోగతి సాధించినదీ తెలియజేస్తుంది. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ ప్రభుత్వాలు చేసే కార్యకలాపాల ఆధారంగా ఈ విశ్లేషణ ఉంటుంది. ఐక్య రాజ్య సమితి ఆవాస అధికార సంస్థ, పౌర సమాజాలు, ప్రైవేటు రంగ సంస్థలు, విద్యా సంస్థలు, వాటాదారులు ఈ నివేదికలో ఉంటారు. ఇవి ఇప్పుడున్న వేదికలనుంచే కార్యకలాపాలు కొనసాగిస్తాయి. అంటే ప్రపంచ పట్టణీకరణ వేదిక నిర్వహించే విధంగా ఉంటుంది. ఈ నివేదిక వాస్తవరూపంగా ఉండాలి తప్ప నకలుగా ఉండకూడదు. జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ పరిస్థితులకు, చట్టాలకు, శక్తి సామర్థ్యాలకు, అవసరాలకు, ప్రాథమ్యాలకు అనుగుణంగా ఉండాలి.

168. ఈ నివేదికను, ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎస్-హాబిటాట్) సహకారంతో, ఐక్య రాజ్య సమితి వ్యవస్థ, మరికొన్ని సంబంధిత వ్యవస్థలు కలిసి తయారు చేస్తాయి. ఈ నివేదికను, ఐక్య రాజ్య సమితి ఆర్థిక, సామాజిక మండలి[18], సమితి జనరల్ ఆసెంబ్లీలో ప్రవేశపెడుతుంది. తద్వారా సమన్వయమూ, సహకారమూ, అనుసంధానమూ ఖచ్చితంగా నిరూపించబడి 2030 స్థిరమైన అభివృద్ధి అజెండా అమలుకు సమీక్షా పత్రంగా ఉంటుంది.

169. భాగస్వామ్యాల ద్వారా, గట్టి వాదనల ద్వారా, అవగాహన కల్పించే చర్యల ద్వారా, ఈ నూతన పట్టణీకరణ అజెండాను అమలు చేసి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు, బలోపేతం చేసేందుకు మా ప్రయత్నాలు కొనసాగిస్తాం. అంతే కాదు, ప్రపంచ ఆవాస దినోత్సవం, ప్రపంచ నగర దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా పౌర సమాజాల నుంచీ, పౌరుల నుంచీ, వాటాదారుల నుంచీ సహాయ సహకారాలు పొంది ఈ అజెండాను విజయవంతం చేస్తాం. ఉపజాతీయ, ప్రాంతీయ పాలనా వ్యవస్థలు, ప్రభుత్వ సంఘాలు, స్థానిక, ప్రాంతీయ ప్రభుత్వాల ప్రపంచ మహాసభకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి వీటికి మా దృష్టిలో ప్రాధాన్యత ఉంది.

170. జనరల్ అసెంబ్లీ తీర్మానాలు 1996 డిసెంబరు 16 నాటి తీర్మానం 51/177, 2001 డిసెంబరు 21 నాటి 56/206 తీర్మానం, 67/216, 68/239, 69/226, తీర్మానాలే కాకుండా అసెంబ్లీ ఆమోదించిన 1976 డిసెంబరు 16 నాటి 31/109, 1977 డిసెంబరు 19 నాటి 32/162 వంటి ఇతర తీర్మానాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని మేము మరోసారి ధృవీకరిస్తున్నాము. అదే విధంగా ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ ప్రధాన కార్యాలయం ఉన్న నైరోబి కూడా మాకు ప్రధానమైనదేనని నొక్కి వక్కాణిస్తున్నాము.

---

18 ఆవాస అజెండా సమన్వయ అమలుపై ఆర్థిక మరియు సామాజిక మండలికి సెక్రటరీ-జనరల్ యొక్క నివేదికను మార్చటానికి ఈ నివేదిక ఉద్దేశ్యం. సంబంధిత అజెండా అంశం కింద సాధారణ సభ తన తీర్మానం ద్వారా ఈ నివేదిక సెక్రటరీ-జనరల్ నివేదికకు అదనంగా కాకుండా, అందులో భాగంగా ఉండాలని కూడా అభ్యర్థించింది.

171. ఐక్య రాజ్య సమితి వ్యవస్థలో ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) నిర్వహించే పాత్రను గుర్తిస్తూనే సమర్థవంతమైన పట్టణీకరణాన్నీ, దాని అమలు, సమీక్షలను నూతన పట్టణీకరణ అజెండాతో కలిపి ఐక్య రాజ్య సమితి ఇతర ప్రధానాంగాల సహకారంతో అమలుచేస్తాం.

172. నూతన పట్టణీకరణ అజెండా అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) ప్రభావాన్ని మరింత పెంచడానికి సాక్ష్యాలతో సహా స్వతంత్ర మదింపు వేసేందుకు 71వ జనరల్ అసెంబ్లీని కేటాయించవలసిందిగా ప్రధాన కార్యదర్శిని కోరుతున్నాము. దాని ఫలితం అజెండా సమర్థతను, జవాబుదారీతనాన్ని నివేదిక రూపంలో ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చు.

(ఎ) ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) నియమావళి, కార్యాచరణ నిబంధనలు;

(బి) ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) పాలక వ్యవస్థ నిర్మాణం, మరింత సమర్థవంతంగా, జవాబుదారితనంతో, పారదర్శక నిర్ణయాధికారం, ప్రత్యామ్నాయాలను పరిగణనలోకి తీసుకోవటం, దాని పాలక సహ సభ్యత్వం సార్వజనీకరణతో సహా దాని నిర్మాణం ఉండాలి;

(సి) ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) కార్యాచరణ, జాతీయ, ఉపజాతీయ, ప్రాంతీయ ప్రభుత్వాలకు సంబంధించినదిగా, అందులోని వాటాదారులకు సంబంధించినదిగా ఉంటే దాని పూర్తి భాగస్వామ్యం ఉంటుంది;

(డి) ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్) ఆర్థిక సామర్థ్యం;

173. నూతన పట్టణీకరణ అజెండాను సమర్థవంతంగా అమలుపరచడానికి, అందులో ఐక్య రాజ్య సమితి ఆవాస సంస్థ (యుఎన్-హాబిటెట్)ను సుస్థిరం చేయడానికి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని ఆధ్వర్యంలో రెండు రోజుల ఉన్నత స్థాయీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించాము. ఈ సందర్భంగా జరిగే చర్చలో ఉత్తమంగా తీసుకున్న చర్యలు, విజయం సాధించినవారి అనుభవాలు,

నివేదికలో ఉన్న చర్యల విశేషాలు ప్రస్తావనకు వస్తాయి. 72వ సమావేశంలో రెండవ కమిటీ తీసుకున్న చర్యలను పరిశీలించాలని నిర్ణయించాము. స్వతంత్రంగా చేసిన మదింపులో కొన్ని సిఫారసులు వచ్చే అవకాశం ఉన్నందున వాటి అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

174. గృహవసతి, స్థిరమైన పట్టణాభివృద్ధి అనే అంశాలపై తదుపరి సమావేశాన్ని (హాబిటెట్-4) ఐక్య రాజ్య సమితి సాధారణ సభ 2036లో నిర్వహించాలని మేము కోరుతున్నాం. ఈ నూతన పట్టణీకరణ అజెండా నవీకరణ చేయబడిన రాజకీయ నిబద్ధతనీ, సాధించిన పురోగతినీ చర్చించాలని మా ప్రతిపాదన.

175. నూతన పట్టణీకరణ అజెండా అమలులో ఎదురౌతున్న సవాళ్ళను, సాధించిన పురోగతిని సమీక్షించడానికి, తీసుకోవాల్సిన చర్యల గురించి 2026లో పైన పేరొకన్న అంశాలలోని పేరా 166పై నాలుగేళ్ళకోసారి ప్రవేశపెట్టబడే నివేదికలో ప్రకటించాలని ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి విన్నవించుకుంటున్నాం.

HIII

HABITAT III

QUITO 17-20 OCTOBER 2016

United Nations Conference on Housing and Sustainable Urban Development

United Nations

**www.habitat3.org**

#NewUrbanAgenda #Habitat3